# అగ్రనేత

తెలుగు దిన పత్రిక

TELTEL/2015/66279

రంగారెడ్డి | సంపుటి: 09 సంచిక :78 | ఎడిటర్ : ఉప్పుగల్ల సంతోష్ కుమార్ | తేది: గురువారం 16-05-2024 | పేజీలు:4 వెల: 2.00


## పల్నాడులో పోలీసుల ప్రేక్షకపాత్ర

నరసరావుపేట, పల్నాడులో టీడీపీ అరాచకాలకు తెగబడిందని వైఎస్సార్‌సీపీ ఎంపీ అభ్యర్థి అనిల్‌కుమార్ యాదవ్ మండిపడ్డారు. కొందరు పోలీసులు టీడీపీ అభ్యర్థుల్లా వ్యవహరించారు.. టీడీపీ దాడులపై మేం ఫోన్లు చేసినా పోలీసులు స్పందించలేదన్నారు. మంగళవారం ఆయన మిడియా సమావేశంలో మాట్లాడుతూ ఓటమి అక్కసుతో టీడీపీ నేతలు దాడులకు పాల్పడ్డారని ధ్వజమెత్తారు. మాచర్లలో టీడీపీ నేతలు విధ్వంసం సృష్టించారని.. పిన్నెల్లి, ఆయన కుమారుడిపై టీడీపీ నేతలు దాడి చేశారన్నారు. పోలింగ్ బూత్ లోపలికి వెళ్లి టీడీపీ నేతలు దాడులు చేశారు. వైఎస్సార్‌సీపీకి మద్దతు తెలిపిన గ్రామాలపై దాడులకు దిగారు. పల్నాడు ఎస్పీకి ఫోన్ చేసినా స్పందించలేదు పోలీసులు టీడీపీ కార్యకర్తల్లా పనిచేశారంటూ అనిల్ మండిపడ్డారు. ÷రిందరు అధికారులు టీడీపీకి కొమ్ము కాశారని గోపిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. కొందరు పోలీసులు మాకు వ్యతిరేకంగా పనిచేశారు. నన్ను పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. టీడీపీ అభ్యర్థులకు ఈసీ రూల్స్ వర్తించవా?' అంటూ గోపిరెడ్డి ప్రశ్నించారు.

## కేంద్రపాలిత ప్రాంతంగా హైదరాబాద్ చర్చ...



హైదరాబాద్,ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుంచి విడిపోయి తెలంగాణ కొత్త రాష్ట్రంగా ఆవిర్భవించిన సంగతి తెలిసిందే. ఆ సమయంలో... 2014 జూన్ 2న నుంచి పదేళ్ల పాటు రెండు రాష్ట్రాలకూ ఉమ్మడి రాజధానిగా హైదరాబాద్ ఉంది. అయితే... ఈ ఏడాది జూన్ 2 తో ఆ గడువు ముగియనుంది. మరోపక్క ఏపీలో జూన్ 4తర్వాత కొత్తగా ఏర్పడబోయే ప్రభుత్వంపై క్లారిటీ రానుంది. ఈ సమయంలో హైదరాబాద్ ఫ్యూచర్ పై పలువురు పొలిటీషియన్స్ రకరకాల కామెంట్లు చేస్తున్నారు. ఇందులో భాగాంగా... మరికొంతకాలం హైదరాబాద్ ను ఉమ్మడి రాజధానిగా కంటిన్యూ చేయాలని కొందరంటుంటే... బీఆరెస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ హైదరాబాద్ పై కీలక వ్యాఖ్యలు చేశారు. ఇందులో భాగంగా... హైదరాబాద్ ని కేంద్ర పాలిత ప్రాంతంగా మార్చే కుట్ర జరుగుతోందని ఆయన ఆరోపించారు. ఇదే సమయంలో జూన్ 2 తర్వాత ఆ మేరకు ప్రయత్నాలు ప్రారంభిస్తారనే అనుమానం తనకు ఉందని అన్నారు. అక్కడితో ఆగని ఆయన... బీజేపీ, కాంగ్రెస్ మధ్య హైదరాబాద్ ను కేంద్రపాలిత ప్రాంతంగా చేసే విషయంపై ఒక అవగాహన ఉందని, ఓ ఒప్పందం కుదిరిందని కేటీఆర్ తీవ్ర ఆరోపణలు చేశారు. దీంతో ఈ కామెంట్లు వైరల్ గా మారాయి. తెలంగాణతో పాటు ఏపీలోనూ ఈ విషయంపై చర్చ మొదలైంది. ఈ నేపథ్యంలో ఈ వ్యవహారంపై టీజీ ముఖ్యమంత్రి రేవంత్ స్పందించారు. అవును... కేంద్రపాలిత ప్రాంతంగా హైదరాబాద్ అనే కామెంట్స్ పై తాజాగా సీఎం రేవంత్ రెడ్డి స్పందించారు. ఈ సందర్భంగా... హైదరాబాద్ కేంద్ర పాలిత ప్రాంతం కానుందనే వార్తలపై క్లారిటీ ఇచ్చారు. ఇందులో భాగంగా... నగరాన్ని కేంద్ర పాలిత ప్రాంతం చేస్తారంటూ కేటీఆర్ చేసిన కామెంట్స్ సరికావని ఆయన అన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ హైదరాబాద్ ను కేంద్ర పాలిత ప్రాంతంగా చేసే అవకాశమే లేదని తేల్చి చెప్పారు. ఇదే సమయంలో ఈ లోక్ సభ ఎన్నికల అనంతరం కేంద్రంలో అధికారంలోకి వచ్చేది తమ ప్రభుత్వమేనని జోస్యం చెప్పిన రేవంత్... ఎవరికీ కేంద్రపాలిత ప్రాంతం భయం అక్కర్లేదని వెల్లడించారు. ఒకవేళ హైదరాబాద్ ను దేశానికి రెండో రాజధానిగా చేసినా.. రాష్ట్ర ఆదాయం ఏ మాత్రం తగ్గదని స్పష్టం చేశారు. దీంతో... కేంద్రపాలిత ప్రాంతం అంశంపై రేవంత్ క్లారిటీ ఇచ్చినట్లే నని అంటున్నారు నగర వాసులు! అయితే... పూర్తి క్లారిటీ జూన్ 2 తర్వాత రానుందని మరికొందరు చెబుతున్నారు.

## న్యూస్‌క్లిక్ ఎడిటర్ విడుదలకు సుప్రీం ఆదేశాలు

న్యూఢిల్లీ: న్యూస్‌క్లిక్ ఎడిటర్ (న్యూస్‌క్లిక్ ఎడిటర్) ప్రభీర్ పుర్కయస్తాన్ని తక్షణమే విడుదల చేయాలని నేడు సుప్రీంకోర్టు ఆదేశించింది. ఉగ్రవాద చట్టం కింద అతన్ని అక్రమంగా ఢిల్లీ పోలీసులు అరెస్టు చేసినట్లు వెల్లడించింది. జస్టిస్ బీఆర్ గవాయి, సందీప్ మెహతాలతో కూడిన ధర్మాసనం ఈ కేసును విచారించింది.

ఈ కేసులో రిమాండ్ కాపీని ఇవ్వాల'ని ధర్మాస'నం ప్రసారం. అందుకే ఎడిటర్ అరెస్టును కోర్టు తప్పుపట్టింది. ఎందుకు అరెస్టు చేశార'న్న అంశానికి సంబంధించిన విషయాలను కోర్టుకు వెల్లడించలేదని, పంకజ్ బన్సల్ కేసు తరహాలో అతన్ని కస్టడీ నుంచి విడుదల చేయాలని ఆదేశిస్తున్నామని, రిమాండ్ ఆర్డర్ చెల్లదని జస్టిస్ మెహతా అన్నారు. పుర్కయస్తను గత ఏడాది అక్టోబర్ 3వ తేదీన యూఏపీఏ చట్టం కింద అరెస్టు చేశారు. చైనా ఏజెండా గురించి కథనాలు రాస్తున్న న్యూస్‌క్లిక్ సంస్థకు అక్రమంగా నిధులు వస్తున్నట్లు న్యూయార్క్ టైమ్స్ ఆరోపణలు చేసింది. ఆ కేసులో న్యూస్‌క్లిక్ ఎడిటర్‌ను అరెస్టు చేశారు.



చైనాకు అనుకూలంగా రాసేందుకు టెర్రర్ ఫండింగ్ జరిగిన 8వేల పేజీల ఛార్జ్‌షీట్‌లో ఢిల్లీ పోలీసులు. న్యూస్‌క్లిక్ హెచ్ఆర్ అధిపతి అమిత్ చక్రవర్తిని కూడా అక్టోబరు 3వ తేదీన అరెస్టు చేసిన విషయం తెలిసిందే.

## నరేంద్ర మోదీ వర్సెస్ రాహుల్ గాంధీ... ఇద్దరిలో ఎవరు రిచ్?

న్యూఢిల్లీ,ఒకాయన గత పదేళ్లుగా భారత ప్రధాని. ఇంకొకాయన ప్రధాని పదవికోసం తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు. ఇద్దరూ జాతీయ పార్టీలకు చెందినవారే... దేశ రాజకీయాలను శాసించేవారే. అడుగు బయటపెడితే చాలు విమానాలు, హెలికాప్టర్లు, భారీ కాన్వాయ్ తో ప్రయాణిస్తుంటారు. కానీ ఆశ్చర్యకర విషయం ఈ ఇద్దరి నేతల వద్ద సొంత ఇళ్లు కారు కూడా లేవట. లోక్ సభ ఎన్నికల సందర్భంగా ఉత్తర ప్రదేశ్ నుండి పోటీచేస్తున్న నరేంద్ర మోదీ, కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీ నామినేషన్ దాఖలు చేసారు. దీంతో వారి ఆస్తుల వివరాలు బయటకు వచ్చాయి.

నరేంద్ర మోదీ: గత పదేళ్లుగా భారత ప్రధానిగాకొనసాగుతున్నారు నరేంద్ర మోదీ. ఈసారి కూడా ఎండియే ప్రధాని అభ్యర్థి ఆయనే. ముచ్చటగా మూడోసారి ప్రధాని పీఠాన్ని మోదీ అధిరోహిస్తారని... హ్యాట్రిక్ విజయం ఖాయమని బిజెపి శ్రేణులు ధీమాతో ఉన్నారు. ఎలక్షన్ మూడ్ కూడా అలాగే వుందని అభిప్రాయం వ్యక్తమవుతోంది. అయితే ప్రతిసారిలాగే ఈసారి కూడా మోదీ అత్యధిక లోక్ సభ స్థానాల్లో ఉన్న ఉత్తర ప్రదేశ్ నుండి బరిలోకి దిగుతున్నారు. వారణాసి లోక్ సభ కు పోటీచేస్తున్న ఆయన నిన్న(మంగళవారం) నామినేషన్ దాఖలు చేసారు. తన ఆస్తిపాస్తులకు సంబంధించిన వివరాలను ఎన్నికల అఫిడవిట్‌లో పేర్కొన్నది. గుజరాత్ ముఖ్యమంత్రి నాలుగుసార్లు. దేశ ప్రధానిగా రెండుసార్లు పనిచేసారు మోదీ. ఇలా సుదీర్ఘకాలం అత్యున్నత పదవుల్లో కొనసాగుతున్న ఆయన ఆస్తులెన్నో తెలుసా..? కేవలం 3.02 కోట్లు. ఇంకా ఆశ్చర్యకర విషయం ఏమిటంటూ ప్రధాని వద్ద సొంత ఇళ్ళుగాని, కారుగానీ లేదట. తనలో ఎక్కువభాగం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్యాంకులో ఫిక్స్ డఫాజిట్ల రూపంలో వున్నట్లు మోదీ ఆస్తులు తెలియజేసారు. ఇలా రూ.2.86 కోట్లు వున్నాయట. ఇక తన స్వస్థలం గాంధీనగర్, ప్రస్తుతం పోటీచేస్తున్న వారణాసిలో మోదీకి బ్యాంక్ అకౌంట్స వున్నాయట... వాటిలో రూ.80,304 డిపాజిట్లు ఉన్నాయి. ఇక తనవద్ద రూ.52,920 నగదు, రూ.2.68 లక్షల విలువైన నాలుగు బంగారు ఉంగరాలు ఉన్నాయి. అయితే ఈ ఐదేళ్లలో మోదీ ఆదాయం రెట్టింపయ్యింది. గత లోక్ సభ (2019) సమయంలో ప్రధాని మోదీ ఆదాయం ఏడాదికి రూ.11 లక్షలుగా వుంటే అంటే 2022-23లో ఆయన ఆదాయం రూ.23.5 లక్షలుగా పేర్కొన్నారు. ఇక తనపై ఎలాంటి క్రిమినల్ కేసులు లేవని ప్రధాని మోదీ చెప్పారు.

రాహుల్ గాంధీ: ఇక మాజీ ప్రధానులు జవహర్ లాల్ నెహ్రూ, ఇందిరాగాంధీల మనవడు, రాజీవ్ గాంధీ తనయుడు రాహుల్ గాంధీ కూడా ఉత్తర ప్రదేశ్ లోని రాయ్ బరేలి నుండి పోటీ చేస్తున్నారు. ప్రతిపక్ష ఇండీ



కూటమి ప్రధాని అభ్యర్థిగా ప్రకటించిన ఆయన ఇప్పటికే నామినేషన్ దాఖలు చేసారు. దీంతో ఆయన ఆస్తుల వివరాలు కూడా బయటకు వచ్చాయి. అయితే ప్రధాని మోదీ మాదిరిగానే రాహుల్ కూడా సొంత ఇళ్లు, కారు లేవని నిప్పులు చెరిగారు. రాహుల్ గాంధీ నామినేషన్ దాఖలు చేసిన వివరాల ప్రకారం ఆయనకు రూ. 9.24 కోట్ల చరాస్తులు, రూ. 11. 14 కోట్ల సిరాస్తులు ప్రకటించారు. అంటే దాదాపు 20 కోట్లకు పైగా ఆస్తులున్నట్లు ఉన్నాయి. ఇందులో రూ.3,8 1,33,572 విలువైన షేర్లు, రూ.26,25,157 బ్యాంక్ బ్యాలెన్స్, రూ.15,2 1,740 బాండ్లు సహా రూ.9,24,59,264 చరాస్తులు ఉండగా.., రూ.11,15,0 2,598ల స్థిరాస్తులు రాహుల్ గాంధీకి ఉన్నాయి. గురించి. తన ఆస్తులలో రూ.9,04, 89,000 విలువైన స్వీయ ఆర్జిత ఆస్తులు ఉండగా.. రూ.2,10,1 3,598 విలువైన వారసత్వ ఆస్తులు ఉన్నాయి. అలాగే.. తన వద్ద రూ.55,000 నగదు ఉందని, రూ.49,79,184 అప్పులు ఉన్నాయని రాహుల్ గాంధీ పేర్కొన్నారు. నామినేషన్ పత్రాల ప్రకారం గత ఆర్థిక సంవత్సరం (2022-23)లో రాహుల్ గాంధీ వార్షిక ఆదాయం దాదాపు కోటి రూపాయిలుగా ప్రకటించిన విషయం తెలిసిందే. ఇక స్థిరాస్తుల విషయానికి వస్తే, న్యూ ఢిల్లీలోని సుల్తాన్‌పూర్, మెహ్రౌలీ గ్రామంలోని వ్యవసాయ భూమి, ఆయన సోదరి ప్రియాంక గాంధీ వాద్రాతో కలిపి దాదాపు 3 ఎకరాలు.. గురుగ్రామ్‌లోని సిగ్నేచర్ టవర్స్‌లో 5,838 చదరపు అడుగుల విస్తీర్ణంలో కామర్షియల్ అపార్ట్‌మెంట్లు, వాటి ప్రస్తుత మార్కెట్ విలువ ప్రకారం రూ. 9.05 కోట్లుగా ఉన్నట్టు ప్రకటన. రాహుల్ గాంధీ కేంబ్రిడ్జ్ విశ్వవిద్యాలయంలోని ట్రినిటీ కళాశాల నుండి ఎంఫిల్ పట్టా పొందారు. ఆయన ఫ్లోరిడాలోని రోలిన్ కాలేజీ నుండి బ్యాచిలర్ ఆఫ్ ఆర్ట్స్ డిగ్రీ చేశారు. తనపై బీజేపీ నేతలు ఫిర్యాదు చేసిన పరువు నష్టం కేసులు, అసోసియేటెడ్ జర్నల్స్ లిమిటెడ్‌తో సంబంధం ఉన్న 18 కేసులు నమోదయ్యాయని కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ ప్రకటించారు.

## ఎన్నికల నిర్వహణపై పశ్చిమ దేశాలకు కౌంటర్ ఇచ్చిన జైశంకర్



కోల్‌కతా:భారత్‌లో జరగుతున్న లోక్‌సభ ఎన్నికలపై ఇటీవల అమెరికా, కెనడా దేశాలు అనుచిత వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. ఆ దేశాలు చేసిన వ్యాఖ్యలకు విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్(మంత్రి జైశంకర్) కౌంటర్ ఇచ్చారు. పశ్చిమ దేశాలు తమ పాత అలవాట్లను పోనిచ్చుకోవడం లేదన్నారు. ప్ర పంచాన్ని 200 ఏళ్ల పాటు శాసించినట్లు పశ్చిమ దేశాలు ఫీలవుతుంటాయని, ఇండియా వాళ్లను పట్టించుకోవడం లేదన్న విషయాన్ని ఆ దేశం తట్టుకోలేకపోతున్నట్లు ఆయన అన్నారు. కోల్‌కతాలో జరిగిన ఓ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. ఖలిస్తానీ ఉగ్రవాది హర్‌దీప్ సింగ్ నిజ్జార్ హత్య కేసులో భారత సర్కారును కెనడా ప్రధాని ట్రూడో తప్పుపట్టిన విషయం తెలుస్తుంది. కానీ ట్రూడో చేసిన వ్యాఖ్యను ఇండియా ఖండించింది కూడా. సిక్కు వేర్పాటువాది గురుపత్వంత్ సింగ్ పన్నున్‌ను హత్య కోసం ఇండియా ప్లాన్ వేసినట్లు అమెరికా ఆరోపించిన విషయం తెలిసిందే. అయితే ఈ ఆరోపణలను తేల్చేందుకు ఇండియా ఓ ఎంక్వైరీ ప్యానల్‌ను ఏర్పాటు చేసింది. ఈ ఆరోపణల నేపథ్యంలో జైశంకర్ రియాక్ట్ అయ్యారు. ప్రపంచాన్ని శాసించాల'న్న పాత బుద్ధిని పశ్చిమ దేశాలు వదులుకోలేక'పోతున్నట్లు. మనదేశంపై పెత్తనం చేయాలన్న ఆలోచనలో ఆ దేశాలు ఉన్నాయని, ఎందుకంటే గడిచిన 80 ఏళ్ల నుంచి ప్రపంచ దేశాలపై ఆ దేశాలు ప్రభావం చూపాయి, అయితే గడిచిన 200 ఏళ్ల నుంచి ప్రపంచాన్ని శాసించమన్న ఆలోచనలో ప్రశ్చిమ దేశాలు ఎలా ఉన్నాయో, అలాంటి పథకమని మార్చాలి అడిగారు. ఎన్నికల ఫలితాల కోసం కోర్టులను ఆశ్రయించే దేశాలు ఇప్పుడు మనకు ఎన్నికలు ఎలా నిర్వహించాలన్న అంశంలో పాఠాలు చెబుతున్నాయని విమర్శించారు.


ఆ డీల్‌ను సంకుచిత దృష్టితో చూడొద్దు..

చాబహార్ పోర్ట్ డీల్ : చాబహార్ పోర్ట్ ఒప్పందాన్ని (చబహార్ పోర్ట్ డీల్) సంకుచిత దృష్టితో చూడవద్దని అమెరికాకు భారత్ హితవు పలికింది. ఇరాన్‌తో వాణిజ్య ఒప్పందాలు దేశాలపై ఆంక్షలు విధించే అవకాశం ఉందని మంగళవారం అమెరికా విదేశాంగశాఖ ప్రతినిధి వేదాంత్ పటేల్ చేసిన వ్యాఖ్యలపై ఇవాళ భారత విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ స్పందించారు. జై శంరక్ రాసిన 'వై భారత్ మ్యాటర్స్ (వై భారత్ మ్యాటర్స్)' పుస్తకం బంగ్లా వెర్షన్ విడుదల సందర్భంగా అమెరికా ఆంక్షలపై ప్రశ్నించగా ఆయన సమాధానం చెప్పారు. 'వాషింగ్టన్ గతంలో ఇలా చేయలేదు. చాబహార్ విషయంలో అమెరికా వైఖరే చూడండి.. ఆ పోర్టును విస్తృత కోణంలో చూస్తే సరైనదే అని గుర్తించబడింది. చాలాకాలం నుంచి పోర్టుపై పనిచేస్తున్నాం. కానీ ఎప్పుడూ సుదీర్ఘకాలం ఒప్పందం చేసుకోలేదు. దీనికి ఇరాన్ వైపు సమస్యలు, జైంట్ వెంచర్ భాగస్వామి మార్పులు, నిబంధనలు ఇలా చాలా సమస్యలున్నాయి. వాస్తవ దీర్ఘకాలిక ఒప్పందంతో ఎన్నో ప్రయోజనాలున్నాయి. ఎట్టకేలకు సమస్యలు పరిష్కరించుకొని డీల్‌పై సంతకాలు చేశాం. ఇది లేకపోతే రేవు నిర్వహణ కష్టమైపోతుంది. అంతిమంగా చాబహార్ వల్ల ఈ ప్రాంతం మొత్తానికి ప్రయోజనం లభిస్తుంది' అని జైశంకర్ అన్నారు. మంగళవారం అమెరికా విదేశాంగ శాఖ ప్రతినిధి వేదాంత్ పటేల్ మీడియాతో మాట్లాడుతూ చాబహార్ పోర్టు డీల్ గురించి ప్రస్తావించారు. 'చాబహార్ ఓడరేవు నిర్వహణ కోసం భారత్, ఇరాన్ ఒప్పందం చేసుకున్నట్లు మాకు తెలిసింది. టెహ్రాన్‌తో ద్వైపాక్షిక సంబంధాలు, దేశ విదేశాంగ విధాన లక్ష్యాలపై దేశీయంగా నిర్ణయాలు తీసుకోవచ్చు. అయితే ఇక్కడ విషయం గుర్తుంచుకోవాలి. ఇరాన్‌పై అమెరికా కొన్ని ఆంక్షలు విధించింది. వాటిని కొనసాగిస్తూనే ఉంటుంది. ఏ సంస్థ అయినా, దేశమైనా టెహ్రాన్‌తో వ్యాపార లావాదేవీలు జరిపితే.. వారు కూడా వాటి పరిధిలోకి వస్తారన్న పరిశీలన గుర్తుంచుకోవాలి. ఈ పరిశీలన మేం ఇప్పటికే చాలాసార్లు స్పష్టం చేశాం' అని వేదాంత్ పటేల్ ఏదైనా ఉంది. చాబహార్ పోర్టు ఇండియా-ఇరాన్ ఫ్లాగ్‌షిప్ ప్రాజెక్టు. ఆఫ్గానిస్థాన్, మధ్య ఆసియా ప్రాంతాలను భారత్‌తో అనుసంధానించడానికి ఇది ముఖ్య మార్గం. ఈ పోర్టు అభివృద్ధి, నిర్వహణలో భారత్‌దే కీలక పాత్ర. ఇప్పటికే ఈ ప్రాజెక్టులలో భారీగా పెట్టుబడులు పెట్టింది.

## ఎన్నికల్లో పసుపుబోర్డుపైనే ప్రచారం

నిజామాబాద్,నిజామాబాద్‌లో గెలుపు తమదంటే తమదన్న భావనలో ముగ్గురు నేతలు ఉన్నారు. ఎవరికి వారే లెక్కలు వేసుకుంటున్నారు. రాత్రి 10 గంటల వరకు నిజామాబాద్‌లో 71.47 శాతం, జహీరాబాద్‌లో 72.48 శాతం పోలింగ్ నమోదైనట్లు అధికారులు తెలిపారు. పెరిగిన ఓటింగ్ శాతం ఎవరికి అనుకూలంగా మారనున్నదనే అంశంపై జోరుగా చర్చ సాగుతున్నది. జూన్ 4వ తేదీన ప్రజాతీర్పు వెలువడనున్నది. నిజామబాద్ జిల్లా ప్రచారంలో పసుపుబోర్డు అంశమే ప్రధాన ఎన్నికల ఎజెండాగా మారింది. ఈ ఎన్నికల్లో ముగ్గురు నేతలు ధీమాగా ఉన్నారు. గెలుపు తమదంటే తమదన్న రీతిలో ఉన్నారు. అయితే పసుపుబోర్డు ప్రకటించినా అది కార్యరూపం దాల్చలేదు. దాని పనితనం మొదలు కాలేదు. పసుపు రైతులకు మేలు జరగలేదు. పసుపుబోర్డు పేరుతో అర్వింద్ మోసం చేశారని కాంగ్రెస్, బిఆర్ఎస్‌లు తమ ప్రచారంలో ఎదురుదాడికి దిగారు. జీవన్ రెడ్డి, బాజిరెడ్డిలు ఇద్దరూ బిజెపి లక్ష్యంగా ప్రచారంల చేశారు. అయితే పెరిగిన ఓటువాతం ఎవరికి అనుకూలం అన్న చర్చ చేస్తున్నారు.

## పల్నాడులో 144 సెక్షన్...




అమరావతి,ఏపీలో సార్వత్రిక ఎన్నికల సమయంలో మొదలైన ఉద్రిక్తవాతావరణం కంటిన్యూ అవుతుంది. ప్రధానంగా పల్నాడు జిల్లాల్లో పోలింగ్ రోజు నెలకొన్న ఉద్రిక్తతలు మూడో రోజూ కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో పోలీసులు జిల్లాలో 144 సెక్షన్ కొనసాగిస్తున్నారు. అయినా దాడులు ఆగడం లేదని తెలుస్తుంది. ఈ తరుణంలో వైసీపీ ఎమ్మెల్యేలు కాసు మహేష్ రెడ్డి, పిన్నెల్లి రామకృష్ణారెడ్డిని పోలీసులు హౌస్ అరెస్టు చేశారు. అవును...పల్నాడులో పరిస్థితి ఇప్పటికీ టెన్షన్ టెన్షన్ గా ఉందని అంటున్నారు. వాస్తవానికి ఎన్నికల ప్రచార సమయం లోనూ అడపా దడపా అసాంఘిక శక్తుల ఆగడాలు తెరపైకి వచ్చినా... పోలింగ్ రోజు మాత్రం ఇవి పీక్స్ కి చేరిన పరిస్థితి. ఈ సమయంలో పోలీసులు మరింత స్ట్రిక్ట్ గా మారారని అంటున్నారు. వాస్తవానికి పల్నాడులో చెలరేగిన హింసలో ఇప్పటికే వైసీపీ ఎమ్మెల్యేలు కాసు మహేష్ రెడ్డి, పిన్నెల్లి రామకృష్ణారెడ్డిపై దాడులు జరిగాయి! దీంతో...వీరిఅనుచరులు కూడా భారీ ఎత్తున దాడులకు పాల్పడ్డారని అంటున్నారు. ఈ దాడులు, ప్రతిదాడుల్లో పలు వాహనాలు కూడా ధ్వంసం అయ్యాయని చెబ్బుతున్నారు. ఈ నేపథ్యంలో తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నా యి. దీంతో... పరిస్థితిని అదుపులోకి తెచ్చేందుకు వీరిద్దరినీ హౌస్ అరెస్టు చేశారు పోలీసులు! ఈ సమయంలో ఇద్దరు ఎమ్మెల్యేల ఇళ్ల వద్ద భారీ ఎత్తున పోలీసు బలగాలను మోహరించారు. ఇదే సమయంలో వీరి ఇళ్ల వైపు ఇతర ప్రాంతాల నుంచి సాగే రాకపోకలను కూడా నియంత్రిస్తున్నారని తెలుస్తుంది. ఈ క్రమంలో దాడులకు పాల్పడిన వారిని గుర్తించి ఇప్పటికే కేసులు నమోదు చేసి అరెస్టులు కూడా చేస్తున్నారని అంటున్నారు. దీంతో క్రమంగా పరిస్థితి అదుపులోకి వస్తోందని చెబుతున్న పోలీసులు.. ఈ సమయంలో నేతలు ఎవరూ బయటకు రావొద్దని సూచిస్తున్నారని సమాచారం! ఇదే సమయంలో మొత్తం 19 కంపెనీల బలగాలను ఇక్కడ మోహరించారని తెలుస్తుంది. గుంటూరు రేంజ్ ఐజీ సర్వశ్రేష్ఠ త్రిపాఠి మాచర్లలోనే ఉండి పర్యవేక్షిస్తుండగా.. పల్నాడు జిల్లా ఎస్పీ బిందుమాధవ్ కూడా అక్కడే ఉన్నారు. మాచర్లలో అడుగడుగునా పోలీసులు మోహరించారు.

## కాంగ్రెస్ వస్తే 10కిలోల ఉచిత రేషన్..

న్యూఢిల్లీ,దేశంలో లోక్‌సభ ఎన్నికలకు సంబంధించి నాలుగు దశలు ముగియగా, మిగిలిన 3 దశలు మిగిలి ఉన్నాయి. ఎన్నికల ప్రచారాన్ని అన్ని పార్టీలు ముమ్మరంగా నిర్వహిస్తున్నాయి. ఐదో దశ ఓటింగ్‌కు ముందు లక్నోలోని ఇండియా అలయన్స్ మోడీ ప్రభుత్వం కూలిపోబోతోందని అన్నారు. జూన్ 4న కేంద్రంలో ఇండియా కూటమి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయనుంది. మా ప్రభుత్వం వస్తే పేదలకు 5 కిలోలకు బదులుగా 10 కిలోల ఉచిత రేషన్ ఇస్తామని కూడా ఖర్గే ప్రకటించారు.

కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే మాట్లాడుతూ.. లోక్‌సభ ఎన్నికలు నాలుగు దశలు పూర్తయ్యాయి. ఇప్పటివరకు జరిగిన ఎన్నికలలో ఇండియా కూటమి బలమైన స్థితిలో ఉన్నట్లు కనిపిస్తోంది. ప్రజలు ప్రధాని మోడీ వెళ్ళబోతున్నారని నిర్ణయించుకున్నారు. జూన్ 4న కేంద్రంలో ఇండియా కూటమి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయనుంది. ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని కాపాడేందుకు ఈ ఎన్నికలు ముఖ్యమైనవి. పేదల కోసం పోరాడేందుకు తన కూటమి గురించి మాట్లాడుతూ, మల్లికార్జున్ ఖర్గే, "నేను పేద కుటుంబం నుండి వచ్చాను. నేను పోరాట యోధుడిని కాబట్టే ఇంకా బతికే ఉన్నాను. చాలా ఎన్నికల్లో పోటీ చేశాను. ఎన్నో ఎన్నికల్లో గెలిచాను. 2024 ఎన్నికలు ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని కాపాడే ఎన్నికలు. ఒకవైపు పేదలను ఆదుకునే పార్టీలు మరోవైపు ధనికులను ఆదుకునే పార్టీలు ఉన్నాయి.



ఇండియా కూటమి పేదల కోసం ఎన్నికల్లో పోరాడుతోంది. దేశ భవిష్యత్తు, ప్రజాస్వామ్యం, రాజ్యాంగాన్ని పరిరక్షించేందుకు మనమందరం కలిసికట్టుగా కృషి చేద్దామన్నారు ఖర్గే.. లేకుంటే మళ్లీ బానిసలుగా మారతామన్నారు. ప్రజాస్వామ్యం లేకపోతే నిరంకుశత్వం, నియంతృత్వం పెరుగుతాయి. బీజేపీకి చెందిన ఏ పెద్ద నాయకుడైనా ఎక్కడ ఎన్నికల్లో పోటీ చేసినా, ప్రత్యర్థి పార్టీల నేతలను కూడా నామినేషన్లు వేయకుండా ఆపేస్తున్నారు. హైదరాబాద్‌లో కూడా ఒక మహిళా బీజేపీ అభ్యర్థి బురఖా తొలగించి మహిళల గుర్తింపును తనిఖీ చేయడం నేను చూశాను? అన్నారు.

## సంపాదకీయం

గురువారం 16-05-2024

# గెలుపు, ఓటములపై మల్లగుల్లాలు

దేశవ్యాప్తంగా జరుగుతున్న సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా తెలుగు రాష్ట్రాల్లో 4వ దశలో జరిగిన పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. ఏపీలో పలుచోట్ల ఉద్రిక్తతలు చోటుచేసుకోగా పోటాపోటీగా సాగిన ఎన్నికల సమరం ముగిసినట్లయింది. తెలంగాణ రాష్ట్రంలో శాంతియుత వాతావరణంలో పోలింగ్ ప్రక్రియ పూర్తయింది. దీంతో ఎన్నికల అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. తెలంగాణలో 17 లోక్‌సభ స్థానాలు, ఏపీలోని 175 అసెంబ్లీ, 25 పార్లమెంట్ స్థానాలకు పోలింగ్ జరిగింది. ఓట్ల లెక్కింపు కోసం నేతలు 20 రోజుల పాటు ఎదురుచూడాల్సిన పరిస్థితి నెలకొన్నది. 2019 ఎన్నికలతో పోల్చుకుంటే తెలంగాణలో పోలింగ్ శాతం పెరిగింది. ఆరు నెలల కిందటే ఓటు వేసిన ప్రజలు మరింత ఉత్సాహంగా పోలింగ్ బూత్‌లకు రావడంపై అధికారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గత ఎన్నికల్లో 62.07 శాతం పోలింగ్ నమోదు కాగా ఈసారి 64 శాతం దాటేసింది. పూర్తి లెక్కలు వచ్చేసరికి ఇది 70 వరకు ఉంటుందని అధికారులు అంటున్నారు. దీంతో రాజకీయపార్టీల నేతలు గెలుపు ఓటములపై మల్లగుల్లాలు పడుతున్నారు.గతేడాది నవంబర్‌లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల కంటే తెలంగాణలో పార్లమెంట్ ఎన్నికలకు జరిగిన పోలింగ్ శాతం పెరగడంతో రాజకీయపార్టీల నేతలు రెండంకెల స్థానాలు సాధిస్తామన్న ధీమాతో ఉన్నారు. తెలంగాణలో అధికార కాంగ్రెస్ పార్టీ, ప్రధాన ప్రతిపక్షమైన బీఆర్ఎస్, బీజేపీల మధ్య తీవ్రమైన ముక్కోణపు పోటీ నెలకొనడంతో పాటు హైదరాబాద్ పార్లమెంట్ స్థానంలో ఎంఐఎం, బీజేపీ మధ్య ఉత్కంఠ భరితమైన పోటీ కొనసాగింది. అసెంబ్లీ ఎన్నికలతో పోలిస్తే.. పార్లమెంటుకు జరిగిన పోలింగ్ శాతం పెరగడంతో ఇక్కడ అధికారపార్టీపై ఓటర్లు తమ అసంతృప్తిని తెలియజేశారన్న అనుమానాలున్నాయి.డిసెంబర్ నెల నుంచి కాంగ్రెస్ పార్టీ పనితీరుపై తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ప్రజల్లో విశ్వాసం సన్నగిల్లిందన్న వాదనలు బలంగా వినిపిస్తున్నాయి. దీంతో పార్లమెంట్ ఎన్నికల్లో ఆ పార్టీ వెనుకబడే అవకాశాలు లేకపోలేదనే విషయాన్ని పోలింగ్ శాతం చూస్తే తెలుస్తోందని కాంగ్రెస్ పార్టీలోని మాజీ ఎంపీ ఒకరు వ్యాఖ్యానించడం గమనార్హం. బీఆర్ఎస్, బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు తమకు రెండంకెల సీట్లు వస్తాయన్న ఆశలతో ఉండటం సహజమే అయినా.. ఫలితాలు మాత్రం తెలంగాణాలో తారుమారయ్యే అవకాశాలు లేకపోలేదని ఓటర్ల నాడిని బట్టి తెలుస్తున్నది.కొన్నిచోట్ల బీజేపీ అభ్యర్థుల హడావుడి తప్ప అంతా ప్రశాంతంగా సాగింది. బీజేపీ అభ్యర్థులు అరవింద్, మాధవీలత ఇద్దరు పోలింగ్ కేంద్రాలకు తిరుగుతూ బురఖా వేసుకున్నవారిపై అభ్యంతరం వ్యక్తం చేశారు. వాళ్లు అలా వస్తే ఓటర్లను ఎలా గుర్తుపడతారంటూ అధికారులను నిలదీశారు. అధికారుల విధులకు ఆటంకం కలిగించడంతోపాటు ఓటర్లను ఇబ్బంది పెట్టారని వారిపై కేసులు నమోదయ్యాయి. ఆరు నెలల కిందటనే అసెంబ్లీ ఎన్నికల్లో ఓటు వేసిన ప్రజలు ఈసారి ఏం వస్తాంలే అన్నట్టు కాకుండా భారీగా తరలివచ్చి ఓట్లు వేశారు. రాత్రి 11 గంటల వరకు అధికారులు చెప్పిన లెక్కల ప్రకారం 64.74 శాతం తెలంగాణలో పోలింగ్ నమోదైంది.ఏపీ పోలింగ్‌లో హైడ్రామా కనిపిస్తే తెలంగాణలో మాత్రం సైలెంట్‌గా ఓటింగ్ జరిగిపోయింది. తెలంగాణలో పోలింగ్ జరుగుతుండగా భారీగా ఫిర్యాదులు వచ్చాయి. వాటిలో నలభై ఫిర్యాదులకు సంబంధించి కేసులు రిజిష్టర్ చేసినట్టు రాష్ట్ర ఎన్నికల కమిషనర్ వికాస్‌రాజ్ ప్రకటించారు. తెలంగాణ వ్యాప్తంగా 44 స్ట్రాంగ్ రూమ్‌లలో ఈవీఎంలు భద్రపరిచారు. రాష్ట్రంలో 4,14,01,887 మంది ఓటర్లలో రెండు కోట్ల పది లక్షల 58 వేల 615 మంది మహిళలున్నారు. ఈ లెక్కన అభ్యర్థుల భవిష్యత్తును నిర్ణయించేది వీళ్లే. అందుకే వీరి ఓటింగ్ శాతం పెరగడం ఎవరి తలరాత మారుస్తుందో అన్న చర్చ రాజకీయ వర్గాల్లో జోరుగా సాగుతున్నది.మరోవైపు ఏపీలో ఇటు అసెంబ్లీ, అటు పార్లమెంట్‌కు ఒకేసారి ఎన్నికలు జరగడంతో తీవ్ర ఉత్కంఠత ఏర్పడింది. మహిళలు, వృద్ధులు భారీ సంఖ్యలో పోలింగ్ కేంద్రాలకు వచ్చి తమ హక్కును వినియోగించుకున్నారు. ఇది అభ్యర్థులను ఏ తీరానికి చేరుస్తుందోనన్న టెన్షన్ పార్టీల్లో ఉన్నది. ఉదయం 6 గంటల నుంచి పోలింగ్ కేంద్రాల వద్ద మహిళలు పెద్ద ఎత్తున గుమిగూడారు. రాష్ట్రంలోని పలు పోలింగ్ కేంద్రాల్లో అర్ధరాత్రి వరకూ పోలింగ్ జరగడం ఒక రికార్డు. ఉదయం 7 గంటల నుంచే పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లు బారులు తీరి ఉండటాన్ని బట్టి పోలింగ్ శాతం గణనీయంగా పెరిగిందని రాజకీయపార్టీలు లెక్కలు వేస్తున్నాయి. రాష్ట్రంలో ప్రధానంగా అధికార వైఎస్సార్సీపీ, ప్రతిపక్ష టీడీపీ దాని మిత్రపక్షాలైన జనసేన, బీజేపీ అభ్యర్థుల మధ్య తీవ్రమైన పోటీ ఏర్పడింది.జాతీయస్థాయిలో బీజేపీకి గట్టిపోటీ?: దేశవ్యాప్తంగా మోదీకి వ్యతిరేక పవనాలు వీస్తున్నాయనే సంకేతాలు వెలువడుతున్నాయి. ప్రధానంగా మణిపూర్ మతకల్లోలాలు.. అక్కడ మహిళలపై జరిగిన ఘోరమైన దాడులే దీనికి ప్రధానకారణమని స్పష్టమవుతున్నది. అలాగే.. ఉత్తరాది రాష్ట్రాల్లో బీజేపీకి 2024 ఎన్నికల్లో గట్టి దెబ్బ తగిలే అవకాశాలున్నాయని రాజకీయ విశ్లేషకులు చెప్తున్నారు. అలాగే పలు జాతీయ, అంతర్జాతీయ మీడియా సంస్థలు కూడా 2024లో భారత్‌లో జరుగుతున్న ఎన్నికలపై సర్వేలు నిర్వహించడం గమనార్హం. అయితే మోదీ ప్రాబల్యంతో తాము వరుసగా మూడవ సారి కేంద్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామన్న ధీమాను బీజేపీ నేతలు వ్యక్తం చేస్తున్నారు.అలాగే ఇండియా కూటమిలోని భాగస్వామ్య పార్టీలు కూడా అధికారం తమదేనని అంచనాలు వేస్తున్నాయి. కానీ కూటమిలోని పలు పార్టీలు ఎన్నికల ముందు తొలగిపోవడంతో విజయావకాశాలపై ఆశలు సన్నగిల్లాయి. అయితే 2024 ఎన్నికల్లో గెలుపుపై ఎవరి ధీమా వాళ్లు వ్యక్తం చేస్తున్నారు. ఏదేమైనా దేశవ్యాప్తంగా జరుగుతున్న సార్వత్రిక ఎన్నికలు ప్రాంతీయ పార్టీల భవిష్యత్తుతో పాటు.. కేంద్రంలో కాంగ్రెస్ పార్టీకి సీట్లు ఎన్ని వస్తాయి? అధికార బీజేపీ ఆశించినవిధంగా 400కు పైగా సీట్లు వస్తాయా? అనే అంశంపై తర్జనభర్జనలు పడుతున్నారు. అయితే బీజేపీకి ఉత్తరాదిలో సీట్లు తగ్గుతున్నందునే ఈసారి దక్షిణాది రాష్ట్రాలపై పొత్తులు%ౌ% సీట్లు పెంచుకోవడానికి ఆ పార్టీ అగ్రనేతలు పాట్లుపడినట్టు స్పష్టమైంది. ఏ రాజకీయ పార్టీ ఎన్ని పాట్లు పడినా తమకు లభించే సీట్ల సంఖ్య కోసం.. జూన్ 4 వరకు ఎదురుచూడాల్సిందే.

# సైలెంట్ ఓటు మొగ్గింది ఎటు?

హైదరాబాద్, వీరతిలకం ఎవరి నుదుటన మెరుస్తుంది? గెలుపుమాల ఎవరి మెడను వరిస్తుంది? రాష్ట్రంలోని 17 లోక్‌సభ స్థానాలకు సోమవారం పోలింగ్ ముగిసిన తర్వాత ప్రజల్లో ప్రారంభమైన ఆసక్తికర చర్చ ఇది. ఉదయం మందకొడిగా ప్రారంభమైన పోలింగ్ సాయంత్రానికి వేగం పుంజుకుని గత ఎన్నికల పోలింగ్ శాతాన్ని స్వీకరించింది. ఆరేడు స్థానాల్లో రాష్ట్రంలో పోలింగ్ సగటు కన్నా ఎక్కువ పోలింగ్ శాతం నమోదైంది. పట్టణ ఓటరు కన్నా గ్రామీణ ఓటరే ఎక్కువ చైత న్యం ప్రదర్శించాడు. ఫలితంగా పట్టణాలతో గ్రామీణ ప్రాంతాల్లో ఓటింగ్ శాతం ఎక్కువగా నమోదైంది. ఈ ఎన్నికలు ఎవరికి అనుకూలం, ఎవరికి ప్రతికూలం అన్నది ఓటింగ్‌ను బట్టి అర్థం చేసుకోవడం కష్టంగా మారింది. కాకపోతే, పార్టీలన్నీ తమకే అనుకూలమని చెప్పుకుంటున్నాయి.



### కనిపించని జోష్

ఐదు క్రితం రాష్ట్రంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా పోలింగ్ కేంద్రాల వద్ద నెలకొన్న పరిస్థితికి, సోమవారం నాటి లోక్‌సభ ఎన్నికలకు పొంతన లేకుండా పోయింది. ఎన్నికల సమయంలో పోటీపడిన అభ్యర్థులు, వారు నిర్వహిస్తున్న పార్టీ శ్రేణులు పోలింగ్‌బూత్ వద్ద మొహరించాయి. ఆయా పోలింగ్ బూత్ల పరిధిలో ఎవరు ఓట్లు వేశారు? ఎవరు వేయలేదో సరిచూసుకొని ఓటు వేయనివారిని పోలింగ్‌బూత్‌లకు రప్పించారు. సోమవారం మాత్రం అటువంటి దృశ్యాలు కనిపించలేదు. జహీరాబాద్, మెదక్, నల్లగొండ, భువనగిరి, ఖమ్మం వంటి స్థానాల్లో రాష్ట్ర సగటు పోలింగ్ శాతం కన్నా ఎక్కువగా నమోదైంది. హైదరాబాద్, మల్కాజిగిరి, సికింద్రాబాద్, చేవెళ్ల స్థానాల్లో రాష్ట్రకన్నా తక్కువగా రికార్డు అయింది. ఎక్కువగా నమోదైన పోలింగ్ ఎవరికి అనుకూలం, ఎవరికి ప్రతికూలం, పోలింగ్ శాతం తక్కువగా నమోదైన నియోజకవర్గాల్లో ఎవరు లాభపడతారు? ఎవరు లాస్ అవుతారు? అనేది అంచనాకు అందడం లేదు.

### జాతీయ పార్టీల అంచనాలు తలకిందులు

17 లోక్‌సభ నియోజకవర్గాల్లో నమోదైన పోలిం గ్ శాతాన్ని బట్టి బరిలో నిలిచిన అభ్యర్థులు ఎవరికి వారు తమదే విజయం అని గంభీర ప్రకటనలు చేస్తున్నా, లోలోపల అంతుచిక్కని ఉక్కపోతను ఎదుర్కొంటున్నారు. జాతీయ పార్టీలు తొలి నుంచి ఛీ ద్విముఖ పోటీగానే భావించాయి. ఈ భావన, వాటి ఆశలను బీఆర్ఎస్ తలకిందులు చేసిందని పోలింగ్ సరళిని బట్టి అర్థమవుతోంది. ఫలితాలు ఇలా ఉండొచ్చంటూ విశ్లేషకులు చెప్తున్న సంఖ్యలు వాస్తవంగా ఎంతవరకు దగ్గరగా ఉంటాయన్నది ఆసక్తిగా మారింది. 15 లక్షల నుంచి 22 లక్షల (మల్కాజిగిరిలో దాదాపు 38 లక్షలు) ఓటర్లు ఉన్న ఒ క్కో నియోజకవర్గంలో 5వేల నుంచి 15వేల మం ది ఓటర్లను శాంపిల్‌గా (ఎగ్జిట్‌పోల్స్) తీసుకొని అదే ఫలితాన్ని చెప్పడం, వాస్తవిక అంచనాలు ఎలా ఉ న్నాయని అభ్యర్థులు ప్రశ్నిస్తున్నారు.


### పెరిగిన పోలింగ్ ఎవరికి లాభం?

ఉదయం నుంచి మందకొడిగా సాగిన పోలింగ్ సాయంత్రానికి పెరిగింది. ఆరు గంటల సమయానికి రాష్ట్రవ్యాప్తంగా 65 శాతం నమోదైంది. 2019 పార్లమెంట్ ఎన్నికల్లో నమోదైన 62.72 శాతం కన్నా ఈసారి ఎక్కువగా నమోదు కావడం. ఈ శాతంలో కొంత మార్పు ఉండే అవకాశం ఉంది. లోక్‌సభ నియోజకవర్గం అన్ని పోలింగ్ స్టేషన్ల నుంచి స్ట్రాంగ్‌రూంలకు ఈవీ ఎం మిషన్‌లు వెళ్లే సమయంలో రికార్డు అయిన శాత పూర్తి పోలింగ్ శాతంగా చెప్తారు. అందుబాటు లో ఉన్న సమాచారం ప్రకారం అది 65 శాతంగా ఉంది. జహీరాబాద్, మెదక్, నల్లగొండ, భువనగిరి, ఖమ్మం లోక్‌సభ నియోజకవర్గాల్లో 70 శాతం పై గా పోలింగ్ నమోదైంది. రాష్ట్ర సగటు కంటే ఎక్కువ పోలింగ్ నమోదు అయితే అది ప్రభుత్వ వ్యతిరేకతగా మారే అవకాశం లేదని గత పార్లమెంట్ ఎన్నికల ఫలితాలు నిరూపించాయి. గత పార్లమెంట్ ఎన్నికల్లో 62.72 శాతం పోలింగ్ శాతం నమోదు కాగా ఫలితాలు ఆశ్చర్యపరిచాయి. 2018లో రెండోసారి 88 అసెంబ్లీ స్థానాలతో అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ 9 ఎంపీ స్థానాలను గెలుచుకుంది. అప్పుడు బీజేపీ (19.7 శాతం) కన్నా ఎక్కువ పోలింగ్ శాతాన్ని సొంతం చేసుకున్న కాంగ్రెస్ పార్టీ (29.8 శాతం)కి వచ్చిన ఎంపీ సీట్లలో తేడాలున్నాయి. ఈ లెక్కన పోలింగ్ గడువు ముగిసిన తరువాత వివిధ సామాజిక మాధ్యమాల్లో పొంగిపొర్లుతున్నవి నిజ'ఇజా'లే తప్ప వాస్తవాలుగా పరిగణించాల్సిన అవసరం లేదని రాజకీయ పరిశీలకులు చూస్తున్నారు. మొత్తం మీద ఈ పెరిగిన పోలింగ్ శాతం రాష్ట్రంలోని కాంగ్రెస్‌కు, మూడోసారి అధికారం కోసం పోటీపడుతున్న బీజేపీకి కలిసి వస్తుందా? లే దంటే, తెలంగాణ ఇంటిపార్టీ బీఆర్ఎస్‌కు కలిసివస్తుందా? అన్నది ఉత్కంఠగా మారింది.

### నిశ్శబ్ద విప్లవమే

ఎన్నిక ఎన్నికకూ ఓటరు నాడిని అంచనా వేయడం అంత సులువైన పనికాదని పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ మరోసారి నిరూపించబడింది. గతంలో ఓటు తరువాత ఓటరు ఏదో ఒకరకంగా తానెవరివైపు మొగ్గుచూపారో చెప్పకనే చెప్పే పరిస్థితులు ఉండేవి. ఐదు క్రితం అసెంబ్లీకి జరిగిన ఎన్నికల్లో కానీ, సోమవారం లోక్‌సభకు జరిగిన ఎన్నికల్లో కానీ పోలింగ్‌బూత్‌కు వచ్చిన ఓటరు తన అభిప్రాయాన్ని వెల్లడించేందుకు సుముఖత చూపలేదు. ఫలితంగా అభ్యర్థులు, ఆయా పార్టీల్లో మరింత ఉత్కంఠ పెరిగింది. ఒక పార్లమెంట్ నియోజకవర్గంలో ఏడు అసెంబ్లీ సెగ్మెంట్లు ఉన్నాయి. అక్కడి మొత్తం ఓటర్లు, నమోదైన పోలింగ్ శాతం, అందులో పార్టీల వారీగా పోలైన ఓట్లను అంచనా వేయడం, అదీ మౌనముద్రలోకి జారుకున్న ఓటరు స్థితిని అంచనా వేయడం దుర్లభమే అవుతుందని రాజకీయ పరిశీలకులు చెబుతున్నారు.

# బీజేపీకి ఎదురుగాలి...



న్యూఢిల్లీ,సార్వత్రిక ఎన్నికల భాగంగా నాల్గవ విడత పోలింగ్ 96 నియోజకవర్గాలలో సోమవారం సాయంత్రం ముగిసింది. బెంగాల్‌లో కొంతమేర గొడవలు మినహా పోలింగ్ ప్రశాంతంగా జరిగినట్టే. సోమవారం పోలింగ్ జరిగిన 96 స్థానాలు తొమ్మిది రాష్ట్రాలు, ఒక కేంద్ర పాలిత ప్రాంతం వున్నాయి. ఈ విడతతో దక్షిణాదిలో పోలింగ్ సంపూర్ణమైంది. అయిదు గంటలకు అందిన సమాచారం ప్రకారం సాయంత్రం పోలింగ్ 96 నియోజకవర్గాలలో 62.31 శాతం పోలింగ్ నమోదైంది. ఓటు వేసేందుకు పెద్ద సంఖ్యలో తరలిరావడంతో రాత్రి 10 గంటల వరకు పోలింగ్ జరుగుతూనే ఉంది. అందువల్ల పోలింగ్ శాతంపై మంగళ వారం మధ్యాహ్నానికి గాని స్పష్టత రాదు. పశ్చిమ బెంగాల్‌లో అత్యధికంగా 75.66 శాతం, మధ్యప్రదేశ్‌లో 68.01 శాతం, జార?ండ్‌లో 63.14 శాతం, ఉత్తరప్రదేశ్‌లో 56.35 శాతం, బీహార్‌లో 54.14 శాతం పోలింగ్ నమోదైంది. జమ్మూ కశ్మీర్‌లోని శ్రీనగర్ లోక్‌సభ నియోజక వర్గానికి సోమవారం పోలింగ్ జరిగింది.

2019 ఆగస్టు అయిదున కశ్మీర్‌కు ప్రత్యేక ప్రతిపత్తి కల్పించే 370వ అధికరణాన్ని మోదీ ప్రభుత్వం రద్దు చేసిన తరవాత శ్రీనగర్‌లో జరిగిన ఎన్నిక మొదటిది. మధ్యాహ్నం మూడు గంటల వరకు అందిన సమాచారం ప్రకారం కేవలం 35.75 శాతం ఓట్లు మాత్రమే పోలయ్యాయి. ఇది అక్కడి ప్రజల నిరాసక్తతకు సంకేతం. శ్రీనగర్ పట్టణంలో కేవలం 14.43 శాతం ఓట్లు మాత్రమే పోలయ్యాయి. ఆంధ్ర ప్రదేశ్‌లోని 25 లోక్‌సభ స్థానాలకు, 175 స్థానాలున్న అసెంబ్లీ, తెలంగాణ లోని 17 లోక్‌సభ స్థానాలకు కూడా సోమవారమే పోలింగ్ జరిగింది. ఒడిశా శాసనసభలోని 28 సీట్లకు కూడా సోమవారమే పోలింగ్ జరిగింది. ఉత్తర ప్రదేశ్‌లో 13, మహారాష్ట్రలో 11, బెంగాల్, మధ్యప్రదేశ్‌లో చెరి 8, బీహార్‌లో అయిదు, జార?ండ్, ఒడిశా రాష్ట్రాల్లో నాలుగేసి స్థానాలకు పోలింగ్ జరిగింది. నాలగవ విడత పోలింగ్‌తో 379 స్థానాలకు పోలింగ్ పూర్తి. నాలగవ విడత పోలింగ్ సరళి గురించి నిర్దిష్టమైన సమాచారం అందనప్పటికీ మొదటి మూడు విడతల పోలింగ్‌లో జనం అనాసక్తితో పాటు మోదీ నాయకత్వంలోని బీజేపీపై విముఖత ప్రముఖంగా వ్యక్తమైంది. నాలుగో విడత పరిస్థితి కూడా అంతకన్నా భిన్నంగా ఏమీ లేదు. కనౌజ్ నుంచి పోటీ చేస్తున్న సమాజ్‌వాది పార్టీ నాయకుడు అఖిలేశ్ యాదవ్, బెంగాల్‌లోని కృష్ణనగర్ నుంచి పోటీ చేస్తున్న మహువా మొయిత్ర, బీహార్‌లోని బెగూసరాయ్ నుంచి పోటీ చేస్తున్న కేంద్ర మంత్రి గిరిరాజ్ సింగ్, బెంగాల్ బర్ధంపూర్ నుంచి పోటీ చేస్తున్న లోక్‌సభలో ప్రతిపక్ష నేత అధీర్ రంజన్ చౌదరి, కడప నుంచి పోటీ చేస్తున్నారు. ఎస్ షర్మిల, బెంగాల్‌లోని అసన్‌సోల్ నుంచి పోటీ చేస్తున్న సినీ నటుడు శతృఘ్న సిన్ హా, తెలంగాణలోని హైదరాబాద్ నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్న మజ్లిస్ నాయకుడు అసదుద్దీన్ ఒవైసీ భవిష్యత్తు నాల్గో దశ పోలింగ్‌లోనే తేలనుంది.2019 ఎన్నికలలో సోమవారం జరిగిన 96 స్థానాల్లో బీజేపీ 42 సీట్లు, కాంగ్రెస్ ఆరు సీట్లు గెలుచుకున్నాయి. స్థూలంగా మోదీ నాయకత్వంలోని ఎన్.డి.ఎ.కు అనుకూలంగా ఉన్నప్పటికీ ఎన్.డి.ఎ.లో భాగస్వామ్యం లేని వై.ఎస్.ఆర్. కాంగ్రెస్ 2019లో 22 సీట్లు సంపాదించింది. ఈసారి బిజూ జనతాదళ్‌తో పొత్తు పెట్టుకోవాలన్న మోదీ ప్రయత్నం నెరవేరలేదు. మొదటి నుంచి బీజేపీని ఎదుర్కొంటున్న మమతా బెనర్జీ నాయకత్వంలోని తృణమూల్ కాంగ్రెస్ "ఇండియా" ఐక్య సంఘటనలో. సోమవారం పోలింగ్ జరిగిన నియోజకవర్గాలను పరిశీలిస్తే ప్రాంతమంతా బలంగా ఉన్న పార్టీల బలాబలాలు ఏమిటో తేలిపోతుంది. ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న విచిత్రమైన పరిస్థితి వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి నాయకత్వం లోని వై.ఎస్.ఆర్. కాంగ్రెస్ ఎన్‌డిఎలో భాగస్వామి కానప్పటికీ పార్లమెంటులో బీజేపీకే మద్దతు ఇస్తూ వచ్చింది. మరో వేపు జగన్‌తో తలపడుతున్న చంద్రబాబు నాయకత్వంలోని తెలుగుదేశం, పవన్ కళ్యాణ్ నాయకత్వంలోని జనసేన బీజేపీతో పొత్తు కూడా ఉంది. అంటే ఆంధ్ర ప్రదేశ్‌లోని అధికార, ప్రతిపక్షాలు అంతిమంగా బీజేపీని సమర్థించేవే. సోమవారం 96 సీట్లకు పోలింగ్ జరిగితే బీజేపీ 70 స్థానాలకు, బీజేపీతో పొత్తు పెట్టుకున్న తెలుగు దేశం 17 స్థానాలకు, జనసేన రెండు సీట్లకు, మహారాష్ట్రలో బీజేపీకి అనుకూలమైన షిండే నాయకత్వంలోని శివసేన మూడు స్థానాలకు పోటీ పడుతోంది. "ఇండియా" ఐక్య సంఘటనలోని పక్షాలలో కాంగ్రెస్ 61 స్థానాలకు, సమాజ్‌వాదీ పార్టీ 19 చోట్ల, ఉద్ధవ్ ఠాక్రే రద్దుని శివసేన వర్గం, శరద్ పవార్ అభ్యర్థిని నేషనలిస్టు పార్టీ కాంగ్రెస్ చెరి నాలుగు సీట్లకు పోటీ చేస్తోంది. ఈ దశ పోలింగ్ జరిగిన స్థానాలను బట్టి చూస్తే ఎన్.డి.ఎ.తో గానీ, "ఇండియా" ఐక్య సంఘటనకు గానీ సంబంధం లేని వై.ఎస్.ఆర్. కాంగ్రెస్ 22 సీట్లు, బిజూ జనతాదళ్ 2 స్థానాలు, కె.చంద్రశేఖరరావు నాయకత్వంలోని బి.ఆర్.ఎస్.కు 9 సీట్లు 2019లో దక్కాయి. ఇటీవల తెలంగాణ శాసనసభకు ఎన్నికలలో కాంగ్రెస్ ఘన విజయం సాధించింది. బి.ఆర్.ఎస్. కుదేలైంది. గత పక్షం రోజులుగా కె.చంద్రశేఖరరావు ఎంత శ్రమపడ్డా పెద్దగా ఫలితం ఉ ండదన్నది పరిశీలకుల అంచనా. తృణమూల్ కాంగ్రెస్ "ఇండియా" సంఘటనలో భాగస్వామి అయినప్పటికీ అక్కడ కాంగ్రెస్‌తో ఎలాంటి పొత్తు పెట్టుకోలేదు. ఎన్నికల ప్రక్రియ ప్రారంభం కాక ముందు ఒడిశాలో అధికారంలో ఉన్న నవీన్ పట్నాయక్ నాయకత్వంలోని బిజూ జనతాదళ్‌కు, బీజేపీకి మధ్య పొత్తు కుదురుతుందన్న అంచనాలు మారాయి. పొత్తు కుదరనందుకు మోదీ ఒడిశా ముఖ్య మంత్రి నవీన్ పట్నాయక్‌పై ఒంటి కాలి మీద లేస్తున్నా, ఆయనను కించపరిచే రీతిలో మాట్లాడుతున్నా ఆ రాష్ట్రంలో కాంగ్రెస్ బలపడ్తుం దన్న భయంతోనే బిజూ జనతాదళ్‌తో బీజేపీ పొత్తు పెట్టుకోలేదనిపిస్తోంది. పొత్తు లేకపోయినా బిజూ జనతాదళ్ అధికారికంగా ఎన్.డి.ఎ.లో భాగస్వామి కాకపోయినా ఆచరణలో ఎటూ బీజేపీకే మద్దతు పలకడం ఖాయం. తెలంగాణలో బి.ఆర్.ఎస్. బలహీన పడినందువల్ల కాంగ్రెస్‌తో ముఖాముఖి తలపడాలని బీజేపీ భావిం చింది. కానీ బీజేపీకి అంత అవకాశం లేదు. జార?ండ్ మాజీ ముఖ్య మంత్రి హేమంత్ సొరేన్ అవినీతి ఆరోపణలతో జైలులో ఉన్నారు. ఆయన నాయకత్వంలోని జార?ండ్ ముక్తి మోర్చా (జె.ఎం.ఎం.) "ఇండియా" ఐక్య సంఘటనలో భాగస్వామి. హేమంత్ సొరేన్‌ను అరెస్టు చేసిన ఆయన మీద ఉన్న సానుభూతి "ఇండియా" ఐక్య సంఘటనకు తోడ్పడవచ్చు. మొదటి మూడు విడతల్లో లాగే నాల్గో విడతలోనూ బీజేపీకి ఎదురుగా కనిపించింది.

# ఉగ్రం వీరం మహావిష్ణుం జ్వలంతం

యాదాద్రి,విష్ణుమూర్తి యొక్క దశావతారాలలోని 4వ అవతారమే నరసింహస్వామి అవతారం. నృసింహ జయంతి వైశాఖ శుక్ల చతుర్థతి నాడు జరుపుకొంటారు. నరసింహస్వామి రూపంలో దేహం మానవ రూపం, తల సింహం రూపంలో అవతరించిన దేవుడు.నృసింహస్వామి మాహా శక్తి వంతమైన అవతారంగా చూడాలి. ఇదే రోజున విష్ణుమూర్తి హిరణ్యకశిపుడిని సంహరించి, ధర్మాన్ని నిలబెట్టాడు కాబట్టి నృసింహ జయంతిని వేడుకగా జరుపుకొంటారు. నృసింహ జయంతి వృత్తాంతం ప్రకారం ప్రహ్లాదుడి కోసం ఆయనజన్మించారు. హిందూ పురాణాల ప్రకారం త్రిమూర్తులలో విష్ణువు లోకపాలకుడు. సాధు పరిరక్షణ కొరకు, దుష్టశిక్షణ కొరకు ఆయన ఎన్నో అవతారాలలో యుగయుగాన అవతరిస్తాడు. అలాంటి అవతారాలలో 21 ముఖ్య అవతారాలను ఏకవింశతి అవతారములు అంటారు. వానిలో అతి ముఖ్యమైన 10 అవతారాలను దశావతారాలు అంటారు. ఈ దశావతారాలలో నాలుగవ అవతారము నారసింహావతారము. మహాలక్ష్మిని సంబోధించే 'శ్రీ' పదాన్ని చేర్చి శ్రీనారసింహుడని ఈ అవతార మూర్తిని స్మరిస్తారు. హిరణ్యకశ్యపుడిని అంతమొందించి, ప్రహ్లాదుడినికాపాడే లక్ష్యంతో ఈ అవతారం ఏర్పడింది.

# మార్పు వచ్చేనా...

న్యూఢిల్లీ,కాంగ్రెస్‌లో మార్పు కనిపించడం లేదు. ప్రజలకు చేరువయ్యే ప్రకటనలు రావడం లేదు. కేవలం డబ్బుల పంపిణీ, మహిళల ఖాతాల్లో లక్ష జమవంటి పథకాలతో ఎన్నికల్లో గట్టెక్కాలని చూస్తోంది. కర్నాకట తరవాత తెలంగానలో అధికారం రావడంతో అలాంటి పథకాలతో కాంగ్రెస్ మేనిఫెస్టో రూపొందించి ముందుకు సాగుతోంది. కర్నాటకలో బిజెపి అవినీతి, తెలంగాణలో కెసిఆర్ అహంకారం వల్ల ప్రజలు కాంగ్రెస్ పార్టీకి ఓటేశారు. అంతేగాని సంస్థాగతంగా కాంగ్రెస్ బలంగా ఉందనడానికి లేదు. కాంగ్రెస్ ఉచిత హామీలు ఏ మేరకు ఫలించాయన్నది రేపటి ఫలితాల్లో తేలనుంది. దేశంలో అతి పెద్ద రాష్ట్రం అయిన ఉత్తర ప్రదేశ్‌లో కాంగ్రెస్ పార్టీ కేవలం 2.32 శాతం మాత్రమే సంపాదించింది. ఉత్తరాఖండ్‌లో అధికారంలో ఉన్న బిజెపిని ఓడించే పరిస్థితులు ఉన్నప్పటికీ గెలిపించగల నాయకత్వం లేదని రుజువు చేసుకుంది. పంజాబ్‌లో ఆఖరి రోజుల్లో ముఖ్యమంత్రిని తొలగించి, ఆచరణ సాధ్యం కాని ప్రయోగాలు చేసి కుప్పకూలిపోయింది. 30 మంది కాంగ్రెస్ అభ్యర్థులు పంజాబ్‌లో డిపాజిట్ కోల్పోయారు. పదేళ్ల క్రితం కాంగ్రెస్ అధికారంలో ఉన్న అనేక రాష్ట్రాల్లో ఆ పార్టీ పరిస్థితి అగమ్య గోచరంగా ఉన్నది. 2014లో కాంగ్రెస్ 13 రాష్ట్రాల్లో అధికారంలో ఉండేది. ఇప్పుడు కేవలం మూడు రాష్ట్రాలకే పరిమితమైంది. 2013కు ముందు 15 సంవత్సరాల పాటు కాంగ్రెస్ ఢిల్లీలో అధికారంలో ఉ ండేది. 2020 ఎన్నికల్లో ఆ పార్టీకి ఢిల్లీలో కేవలం 5 శాతం ఓట్ల కంటే తక్కువ వచ్చాయి. 63 స్థానాల్లో కాంగ్రెస్ అభ్యర్థులు డిపాజిట్లు కోల్పోయారు. రాష్ట్ర విభజన తర్వాత ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్ పూర్తిగా తుడిచి పెట్టుకుని పోయింది. ఢిల్లీ, పంజాబ్, ఆంధ్రప్రదేశ్, ఒడిషా, ఉత్తరప్రదేశ్, బీహార్, పశ్చిమ బెంగాల్ లాంటి రాష్ట్రాల్లో కాంగ్రెస్ తలరాతని మార్చగలిగిన శక్తి ఇప్పుడున్న ముగ్గురు నేతలకు లేదు. అయితే కాంగ్రెస్ ఇప్పటికీ మధ్యప్రదేశ్, గుజరాత్, రాజస్థాన్, హిమాచల్‌ప్రదేశ్, ఉత్తరాఖండ్, హర్యానా, తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల్లో ఎంతో కొంత బలంగా ఉన్నది. ఇందులో కర్నాకట, తెలంగాణల్లో అధికారం దక్కించుకుంది. ఎన్నికల ఫలితాలు ఎలా ఉన్నా క్రింది స్థాయి నుంచి పార్టీలో జవజీవాలు కల్పించాల్సి ఉన్నది. గ్రామ స్థాయినుంచి పార్టీని బలోపేతం చేయాల్సి ఉన్నది. దళితులు, వెనుకబడిన వర్గాలు మళ్లీ కాంగ్రెస్ పట్టులోకి వచ్చేందుకు ఏమిచేయగలమా అని ఆ పార్టీ నేతలు ఆలోచించాల్సి ఉంది. కాంగ్రెస్ పార్టీ జనంలో కదలిక తేగలిగిన పరిస్థితిలో ఉన్నదా లేదా, తెచ్చేందుకు ఎలాంటి నిర్ణయాలు తీసుకోవాలి అని ఆ పార్టీ నేతలే చర్చించుకోవాలి. జనంలో కదలిక రావాలంటే జనాన్ని ఆలోచింపచేసే ఒక సిద్ధాంతం, లేదా నినాదం అవసరం. ఎలాంటి నిర్ణయాలు తీసుకుని వెళితే ప్రజలు నమ్ముతారన్నది ముఖ్యం. ఆ దిశగా ఆలోచన చేయాలి. లేకుంటే కాంగ్రెస్ చరిత్రపుటల్లో మాత్రమే కనిపిస్తుంది. అందుకు మిగిలిన మూడు దశల ఎన్నికల్లో అయినా సంయమనంతో, స్పష్టతతో ముందుకు సాగాల్సి ఉంది. అప్పుడే కాంగ్రెస్‌ను నమ్ముతారు. మైఆనర్టీ ఓట్ల కోసం వెంపర్లాడితే మెజార్టీ ప్రజల తిరస్కరణకు గురికాక తప్పదు.

# ఈసారి టార్గెట్ రీచ్ కాకపోతే?

హైదరాబాద్,తెలంగాణ బీజేపీ నేతలకు ఈ ఎన్నికలు కఠిన పరీక్ష. తెలంగాణ పై పార్టీ అధినాయకత్వం ఎన్నో హెూప్ పెట్టుకుంది. గత ఎన్నికల్లోనే నాలుగు పార్లమెంటు నియోజకవర్గాల్లో విజయం సాధించింది. గత అసెంబ్లీలో కేవలం ఒక నియోజకవర్గం నుంచే కమలం పార్టీ గెలిచింది. కానీ ఈసారి అలా కాదు. మొన్నటి అసెంబ్లీ ఎన్నికలలో గతంలో ఎన్నడూ లేని విధంగా ఎనిమిది అసెంబ్లీ స్థానాల్లో విజయం. తెలంగాణలో మూడో అతి పెద్ద పార్టీగా అవతరించింది. కొంచెం కష్టపడితే ఇక్కడ గెలవడం సులువని భావించిన అగ్రనేతలు ఎక్కువ సార్లు ఇచ్చారు. ప్రధాని నరేంద్ర మోదీ నుంచి అమిత్ షా, కేంద్రమంత్రులందరూ తెలంగాణలో విస్తృతంగా ప్రచారం చేశారు. ఇప్పుడు ఎన్నికలు ముగిశాయి. ఇక ఫలితాల కోసం మరో ఇరవై రోజులు వెయిట్ చేయాలి. తెలంగాణలో పదిహేడు పార్లమెంటు నియోజకవర్గాలున్నాయి. దక్షిణ భారతదేశంలో కర్ణాటక తర్వాత అత్యధిక స్థానాలు గెలుచుకునేది తెలంగాణలో మాత్రమేనని నమ్మకం. అందుకే ఇక్కడ నేతలకు గత కొన్నేళ్లుగా పార్టీలోనూ, ప్రభుత్వంలోనూ ప్రాధాన్యత ఇస్తూ వస్తున్నారు. కేంద్రమంత్రిగా కిషన్ రెడ్డిని నియమించారు. రాజ్యసభ సభ్యుడిగా లక్ష్మణ్ ను ఎంపిక చేశారు. అంతేకాదు ఇంద్రసేనారెడ్డి, దత్తాత్రేయలకు గవర్నర్ గిరీ లభించింది. ఇన్ని పదవులు ఇచ్చింది పార్టీని మరింత బలోపేతం చేయడం కోసమేనన్నది అందరికీ తెలుసు. అందుకే ఈసారి ఎక్స్‌పెక్టేషన్స్ తెలంగాణపై ఎక్కువగా ఉన్నాయి. కనీసం ఎనిమిది నుంచి పది స్థానాల్లో గెలవాలన్న లక్ష్యాన్ని నేతలకు నిర్దేశించారు. తెలంగాణలో ఒంటరిగా పోటీ చేసి అత్యధిక స్థానాల్లో విజయం సాధిస్తే రానున్న కాలంలో తెలంగాణ నుంచి మరింత మందికి పదవులు దక్కే అవకాశం ఉందని ఇప్పటికే సంకేతాలు పంపిన కేంద్ర నాయకత్వం పార్టీ నాయకులకు ఆహ్వానం పలుకుతూ స్వీట్ వార్నింగ్ ఇస్తూనే ఉంది. గత ఎన్నికల్లో గెలిచిన స్థానాలతో పాటు స్థానాలు కమలం ఖాతాలో పడాలని ఈసారి ఇతర పార్టీల నుంచి వచ్చిన నేతలకు ఎక్కువగా టిక్కెట్లు కూడా కేటాయించారు. గెలుపే లక్ష్యంగా అభ్యర్థులను ఎంపిక చేశారు. ఆర్థికంగా, సామాజికంగా కాకుండా ఓటు బ్యాంకును పెంచుకునే విధంగా హైదరాబాద్ నియోజకవర్గంలోనూ ఈసారి విలక్షణమైన వారిని ఎంపిక చేసింది. ఏపీలో కూటమితో ఉన్నా.... పొరుగున ఉన్న ఆంధ్రప్రదేశ్ లో కూటమిలో కలసినా అక్కడ ఆరు పార్లమెంటు నియోజకవర్గాల్లోనే పోటీకి దిగింది. అక్కడ కంటే తెలంగాణలో ఎక్కువ స్థానాలు గెలవాలన్నది పార్టీ అగ్రనేతల లక్ష్యం. ఎందుకంటే అక్కడ కూటమితో ఉండటంతో గెలిచినా పార్టీ బలం సాధ్యం కాదు. అందుకే తెలంగాణలో టీడీపీతో కానీ, జనసేనతో కానీ పోటీ చేయకుండా ఒంటరిగానే పోటీకి దిగింది. అదే ఇప్పుడు తెలంగాణ నేతలకు అసలు సమస్యగా మారింది. ఎక్కువ స్థానాలు గెలుచుకోకపోతే ఇక్కడి నేతలను ఖచ్చితంగా పార్టీ

# ఎండలదృష్ట్యా బయటకు రాకండి

ఆదిలాబాద్,ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయి. ఎండలు మండిపోతున్నాయి. వారం రోజుల నుంచి పగటి ఉష్ణోగ్రతల స్థాయి పెరిగింది. దీంతో సాధారణ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. భానుడి ప్రభావంతో బయటకు రావడానికే జంకుతున్నారు. ఎండ వేడిమి తట్టుకోలేక ప్రజలు ఇళ్ల నుంచి బయటికి వచ్చే పరిస్థితి లేదు. వేసవి కాలంలో వడదెబ్బకు గురికాకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, నీటిని, ఓఆర్ఎస్ ద్రావకాన్ని, మజ్జిగను అధిక మోతాదులో తీసుకోవాలని వైద్యనిపుణులు సూచిస్తున్నారు. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు వేడి ఎక్కువగా ఉంటోంది. ఎండలతో పాటు వడగాల్పుల ప్రభావం అధికంగా ఉండటంతో ఉదయం 11 గంటల తర్వాత ప్రధాన రహదారిపై ప్రజలు తిరగలేని పరిస్థితి ఉంది. భానుడి ప్రతాపానికి రహదారులపై జన సంచారం లేక నిర్మానుష్యంగా మారింది. చిన్న చిన్న పనిచేసే కార్మికులు వేడికి తట్టుకోలేక ఇబ్బందులు పడుతున్నారు. వేడి నుంచి ఉపశమనం పొందేందుకు ప్రజలు శీతల పానీయాలను సేవిస్తున్నారు. ఇళ్లల్లో శీతల యంత్రాలు, కూలర్ల వినియోగం విపరీతంగా పెరిగింది.

# అతివలు అంతంతే..

న్యూఢిల్లీ : ఈనెల 20న జరిగే ఐదో దశలో మొత్తం 695 మంది అభ్యర్థుల్లో 82 మంది మాత్రమే మహిళలు ఉన్నారని అసోసియేషన్ ఫర్ డెమొక్రటిక్ రీఫార్మ్స్ (ఏడీఆర్) ప్రకటించింది.ఏడీఆర్ విశ్లేషణ ప్రకారం..ఐదో దశలో బరిలోకి దిగిన అభ్యర్థుల్లో కేవలం 12 శాతం మంది మహిళలు ఉన్నారు. ప్రస్తుతం జరుగుతున్న లోక్‌సభ ఎన్నికల్లో మహిళల ప్రాధాన్యత చాలా తక్కువగా ఉంది. దాదాపు 23 శాతం మంది తమపై క్రిమినల్ కేసులను ప్రకటించుకు న్నారనీ, 18 శాతం మందిపై తీవ్రమైన క్రిమినల్ కేసులు పెండింగ్‌లో ఉన్నాయి.మొదటి దశ ఎన్నికలలో 135 (8 శాతం మంది) మహిళా అభ్యర్థులు పోటీ చేయగా, రెండో దశలో 100 (8 శాతం) మహిళా అభ్యర్థులు పోటీ చేశారు. అలాగే, మూడో దశ ఎన్నికలలో 123 (9 శాతం) మహిళా అభ్యర్థులు పోటీ చేయగా, నాలుగో దశలో 170 (10 శాతం) మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు.

అభ్యర్థులపై క్రిమినల్ కేసులు

ఐదో ప్రసంగ పరీక్షలో ఉన్న 695 మంది అభ్యర్థులలో.. 18 శాతం మంది(122 మంది అభ్యర్థులు)పై హత్య, హత్యాయత్నం, మహిళలపై నేరాలు, ద్వేషపూరిత కేసులు వంటి తీవ్రమైన క్రిమినల్ కేసులు పెండింగ్‌లో ఉన్నాయి. పార్టీల వారీగా క్రిమినల్ కేసులను చూస్తే.. ప్రధాన పార్టీలలో ఏఐఎంఐఎం నుంచి నలుగురు అభ్యర్థుల్లో ఇద్దరు (50 శాతం), ఎస్పీ నుంచి 10 మంది అభ్యర్థుల్లో నలుగురు (40 శాతం), కాంగ్రెస్ నుంచి 18 మంది అభ్యర్థుల్లో ఏడుగురు (39 శాతం), శివసేన నుంచి ఆరుగురులో ఇద్దరు (33 శాతం), బీజేపీ నుంచి 40 మంది అభ్యర్థుల్లో 12 మంది (30 శాతం), తృణమూల్ కాంగ్రెస్ (టీటీసీ) నుంచి ఏడుగురిలో ఇద్దరు (29 శాతం), ఆర్జేడీ నుంచి నలుగురిలో ఒకరు (25 శాతం), శివసేన (యూటీబీ) నుంచి ఎనిమిది మందిలో ఒకరు (13 శాతం) తమపై తీవ్రమైన క్రిమినల్ కేసులు ఉన్నాయి. 29 మంది అభ్యర్థులు మహిళలపై నేరాలకు సంబంధించిన కేసులను గుర్తించారు. 29 మంది అభ్యర్థుల్లో ఒకరి ప్రసంగానికి సంబంధించిన అభియోగాలు (ఐపీసీ సెక్షన్ 376), 10 మంది తమపై ద్వేషపూరితమైన కేసులను కలిగి ఉన్నారు.

ఒక్కో అభ్యర్థి సగటు ఆస్థి రూ.3.56 కోట్లు

33 శాతం మంది అభ్యర్థులు 'కోటీశ్వరులు' (రూ. 1 కోటి కంటే ఎక్కువ ఆస్తులు కలిగిన వారు)గా ఉన్నారు. ఒక్కో అభ్యర్థి సగటు ఆస్తి రూ.3.56 కోట్లుగా ఉన్నది. 47 శాతం మంది అభ్యర్థులు తమ అప్పులను గుర్తించారు. కొంతమందికి పదుల కోట్ల రూపాయల వరకు అధిక రుణ భారం ఉంది. అయితే, అభ్యర్థుల విద్యార్హతలు ఆందోళన కలిగిస్తున్నాయి. 42 శాతం మంది 5 నుంచి 12వ తరగతి మధ్య విద్యార్హతలు కలిగి ఉన్నారు. కేవలం 50 శాతం మంది గ్రాడ్యుయేట్లు లేదా అంతకంటే ఎక్కువ మంది ఉన్నారు. 26 మంది అభ్యర్థులు డిప్లొమా హోల్డర్లు, 20 మంది కేవలం అక్షరాస్యులు, ఐదుగురు నిరక్షరాస్యులు కావటం.

# ఉపాధి కోసం వలసబాట

విజయనగరం, జిల్లాలో వలసల నివారణకు తగిన చర్యలు తీసుకోక పోవడంతో ఉపాధి కోసం అనేక కుటుంబాలు ఊరొదిలి వెళ్లారు. ఇల్లు గడవక అనేక కుటుంబాలు పొట్టచేత పట్టుకుని పట్టణాలకు వలసపోయాయి. వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రులను కంటికి రెప్పలా చూసుకోవాల్సిన పిల్లలను ఇళ్లకు కాపలా పెట్టి, ఉపాధి కోసం ఊరి వదిలిపోతున్న కుటుంబాలు ఇప్పుడు కరోనా దెబ్బతీ మళ్లీ సొంతూళ్లకు రావడం పెరుగుతున్నాయి. వీరు ఇప్పుడు ఉపాధి కోసం ఎదురు చూస్తున్నారు. గతేడాది ఇలాగే వెళ్లిన వారు తిరిగి ఊళ్లకు చేరారు. మధ్యలో మళ్లీ ఉపాధి కోసం పట్టణాలకు చేరారు. తిరిగి సెకండ్‌వేవ్‌తో ఇప్పుడు సొంతూళ్లకు చేరుతున్న వారు ఉపాధి కోసం ఎదురు చూస్తున్నారు. హామీ పథకం అమల్లో ఉన్నా తగిన ఆదరణ లేక జిల్లాకు వలసల బెడద పట్టుకుంది. హైదరాబాద్, చెన్నై, బెంగుళూరు వంటి పట్టణాల్లో పనుల కోసం వెళ్లి, అక్కడ భవన నిర్మాణ కార్మికులుగానో, ఇటుకల తయారీ బట్టీల్లోనో, ఇతర పనుల్లో కూలీలుగా పనిచేసేవారు. ఇలా జిల్లాలో ఏ మూలకు వెళ్లినా వలస బాధితులు తారసపడుతూనే ఉంటారు. రాష్ట్రంలోనే అత్యంత వెనుకబడిన జిల్లాల్లో విజయనగరం ఒకటి. వర్షపాతం బాగానే ఉన్నా, సాగునీటి ప్రాజెక్టులు లేక జిల్లాలో వ్యవసాయ పనులు రోజురోజుకు కనుమరుగవు తున్నాయి. మరోవైపు వ్యవసాయంలో యాంత్రీకరణ పెరగడం, పంట భూములన్నీ రియల్‌ఎస్టేట్‌గా మారిపోవడంతో వ్యవసాయాధారిత జిల్లాగా పేరొందిన విజయనగరం ప్రస్తుతం వలసల జిల్లాగా మారి పోయింది. దీనికి తోడు జిల్లాలో జ్యూట్, ఫెర్రోఎల్లాయిస్ పరిశ్రమలు మూతబడి వేలాది కార్మికకుటుంబాలు రోడ్డున పడ్డాయి. ఈ నేపథ్యం లోనే జిల్లాలో గజపతినగరం, మెంటాడ, దత్తిరాజేరు, బాడంగి, తెర్లాం మండలాల్లో అత్యధిక కుటుంబాలు ఏటా వలస పోతున్నాయి. ఏడాదిలో ఆరేడు నెలలు పనులు చేసి, నాలుగు రూపాయలు పోగేసుకుని సొంత ఊళ్లకు రావడం పరిపాటిగా మారింది. కొంతమంది అక్కడే స్థిర నివాసాలు ఏర్పాటు చేసుకుంటున్నారు. ఒక్క మైదాన ప్రాంతాలే కాదు. ఇటీవల ఉపాధి లేక ఏజెన్సీలోనూ వలసలు పెరిగాయి. అయితే కరోనా ఇప్పుడు వారి జీవితాల్లో తీరని వేదన మిగిల్చింది. పనులున్న చోట కరోనా కారణంగా లాక్‌డౌన్‌లు, కర్ఫ్యూలతో తిరిగి ఊళ్లకు చేరుతున్నారు. డిగ్రీలు, పీజీలు చేసిన గిరిజన యువతకు ఉద్యోగావకాశాలు లేకపోవడంతో పట్టణాలకు వలసపోయి హోటళ్లలో వెయిటర్లు గానూ, క్లీనింగ్ బారులగానూ పనులు చేసేవారు. కొన్నిసార్లు అక్కడ జరిగిన ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోయి కన్నవారికి అనాధలుగా మార్చేస్తున్న ఘటనలు ఉన్నాయి. విజయనగరం జిల్లాలోని ఏ గ్రామానికి వెళ్లినా వలస బాధితుల దయనీయ గాధలు వినిపిస్తారు. ఊరిలో వృత్తి పనిలేక ఉపాధి దొరక్క వలస పోతున్నారని, అక్కడ ఆరేడు మాసాలు మట్టి పనులు చేసి, కొద్దిగా

# లోక్‌సభలోనూ కాంగ్రెస్‌కే మొగ్గు!.. భారీగా చీలిన బీఆరెస్ ఓట్లు!




హైదరాబాద్, తెలంగాణలో త్రిముఖ పోటీ తిరుగబడి రెండు పార్టీల మధ్య హోరాహోరీ పోటీగా మారిందని, దీంతో పార్లమెంటు ఎన్నికల ఫలితాలను బీఆరెస్ నిర్ణయించనున్నదని విశ్లేషణలు వెలువడుతున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా బీఆరెస్ ఓటింగ్ భారీ స్థాయిలో చీలిపోయిందనే అభిప్రాయాల మధ్య మెజార్టీ స్థానాల్లో కాంగ్రెస్‌కే విజయావకాశాలు ఉన్నాయని అంటున్నారు. సోమవారం తెలంగాణలోని 17 లోక్‌సభ స్థానాలకు పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. గత అసెంబ్లీ ఎన్నికల్లో అధికారం కోల్పోయిన బీఆరెస్.. లోక్‌సభ ఎన్నికల్లో తన పట్టు నిలబెట్టుకోవడం కంటే కాంగ్రెస్‌ను ఓడించాలనే ప్రయత్నంలోనే కనిపించిందని సోమవారం జరిగిన పోలింగ్ సరళినిబట్టి రాజకీయ పండితులు విశ్లేషిస్తున్నారు.అనూహ్య పరిణామాలు జరిగితే తప్ప ఓటరు నిర్ణయం తారుమారయ్యే అవకాశం లేదంటున్నారు. బీఆరెస్ నుంచి అటు బీజేపీతోపాటు కాంగ్రెస్‌కు కూడా ఓట్లు క్రాస్ అయ్యాయని అంటున్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో వచ్చిన ఓటింగ్ శాతాలను గమనిస్తే.. క్రాస్‌ఓటింగ్‌తో కాంగ్రెస్‌కే లబ్ధి చేకూరి ఉంటుందని అంచనా వేస్తున్నారు. రాష్ట్రంలో గెలుపోటముల వాస్తవ చిత్రపటం జూన్ 4వ తేదీన తేలనున్నప్పటికీ తాజా పరిణామాలపై రకరకాల ఊహాగానాలు సాగుతున్నాయి.

తిరుగబడిన త్రిముఖ పోటీ?

రాష్ట్రంలో పార్లమెంటు ఎన్నికల్లో త్రిముఖ పోటీ ఉందనేది సాధారణ అంచనా. కానీ, పోలింగ్ నాటికి అది ద్విముఖ పోటీగా మారి బీఆరెస్ చేతులెత్తేసిందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీ, బీఆరెస్ పోటాపోటీగా తమ అభ్యర్థులను రంగంలోకి దింపారనేది అందరికీ తెలిసిన విషయమే. కానీ, ఎన్నికల ప్రచార క్రమంలో పరస్పరం చేసుకున్న రాజకీయ విమర్శలు, ఆరోపణలు, భౌతిక పరిస్థితుల నేపథ్యంలో బీజేపీ, బీఆరెస్ కుమ్మక్కయ్యాయనే ఆరోపణలొచ్చాయి. ఈ మేరకు కాంగ్రెస్ తీవ్రమైన ఆరోపణలు చేసింది. ఏ స్థానంలో బీఆరెస్ డమ్మీ అభ్యర్థులను బరిలో పెట్టిందో సీఎం రేవంత్ బహిరంగంగానే విమర్శించారు. ఈ ఆరోపణను బీఆరెస్ అధినేత కేసీఆర్ తీవ్రంగా ఖండించడమే కాకుండా కాంగ్రెస్, బీజేపీ కలిసిపోయాయని ఎదురుదాడి చేశారు.బీజేపీ ఈ రెండింటినీ కాదని కాంగ్రెస్, బీఆరెస్ కలిసిపోయాయని విమర్శించింది. ఈ ఆరోపణలను పక్కనబెడితే ప్రచారపర్వంలో సైతం పలుచోట్ల బీఆరెస్ అంటీముట్టనట్లు వ్యవహరిస్తూ సీరియస్‌గా లేకపోవడం అనుమానాలకు తావిచ్చింది. బీఆరెస్ వరంగల్ లాంటి నియోజకవర్గాల్లో తన బలానికి తగిన విధంగా పనిచేయడంలేదనే ఆరోపణలు వెల్లువెత్తాయి. తాజాగా పోలింగ్ సరళిని పరిశీలించిన తర్వాత ఈ ఎన్నికల్లో బీఆరెస్ అభ్యర్థులు గెలవడం పక్కనపెడితే బీజేపీ, బీఆరెస్ అభ్యర్థుల గెలుపోటములను నిర్ణయించే పరిస్థితి నెలకొందనే అభిప్రాయం బలంగా వ్యక్తమవుతోంది. బీఆరెస్ పాత్ర మారిపోయిందంటున్నారు. అదే సమయంలో బీఆరెస్ అధినేత కేసీఆర్ సభలకు భారీగా జనం హాజరైన విషయాన్ని విస్మరించకూడదని గుర్తు చేస్తున్నారు.


బీఆరెస్ నుంచి క్రాస్ ఓటింగ్?

బీఆరెస్ నాయకత్వం కావాలని చేసిందా? లేక లోపాయికారిగా బీజేపీతో ఒప్పందం చేసుకున్నదా? అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ ఓటమి ఫలితంగా ఈ పరిస్థితి ఏర్పడిందా? పార్లమెంటు ఎన్నికలను సీరియస్ గా తీసుకోలేదా? కారణలేమైనా.. నిన్నమొన్నటి వరకు బీఆరెస్‌కు ఉన్న ఓటు బ్యాంకుకు గండిపడిందని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. మరో మాటలో చెప్పాలంటే బీఆరెస్ ఓటు బ్యాంకు గణనీయంగా చీలిపోయిందని భావిస్తున్నారు. మరోవైపు బీజేపీ గెలిచినా ఫర్వాలేదు కానీ.. కాంగ్రెస్ మాత్రం గెలవకూడదన్న పార్టీ శ్రేణుల పంతం కూడా క్రాస్ ఓటింగ్‌కు కారణమైందని అంచనాలు వెలువడుతున్నాయి. పలు చోట్ల బీఆరెస్ శ్రేణులు బీజేపీకి ఓటు చేయించారనే వాదన వినిపిస్తున్నది. ఈ చీలిపోయిన లేదా క్రాస్ అయిన ఓట్లే ఈ ఎన్నికల్లో కీలకంకానున్నాయన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఈ ఓట్లు ప్రత్యర్థి పార్టీలుగా చెబుతున్న కాంగ్రెస్, బీజేపీ ఏ మేరకు తమ ఖాతాలో వేసుకున్నాయో? అవే ఇప్పుడు ఫలితాలను నిర్ణయిస్తాయని చెబుతున్నారు.వాస్తవానికి అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమిపాలైనప్పటికీ బీఆరెస్ ఇప్పటికీ రాష్ట్రంలో బలమైన పార్టీగానే ఉన్నది. కానీ, ఎన్నికల్లో జరిగిన అనూహ్య పరిణామాల నేపథ్యంలో ఆ పార్టీకి నష్టం వాటిల్లిందనే అభిప్రాయం సర్వత్రా వ్యక్తమవుతోంది. ఆ పార్టీ ఓటు బ్యాంకు దారి మళ్ళి కొంత బీజేపీ, కొంత కాంగ్రెస్‌కు మళ్ళిందంటున్నారు. ఇది ఏ మేరకు, ఏ నియోజకవర్గం అనే దాన్ని బట్టి గెలుపోటములు నిర్ణయం అయ్యే పరిస్థితి ఏర్పడింది. అందుకే మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో కేవలం 8 స్థానాలకే పరిమితమైన బీజేపీ పార్లమెంటు ఎన్నికల్లో 39 మంది ఎమ్మెల్యేలను గెలిచిన బీఆరెస్ కంటే తామే పోటీలో ముందున్నామంటూ తొడగొట్టింది. తాజా పోలింగ్ సరళిని పరిశీలించిన రాజకీయ విశ్లేషకులు ఇదంతా బీజేపీ సృష్టించిన హైప్ మాత్రమేననే అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు. క్రాస్ ఓటింగ జరిగినప్పటికీ.. కరుడుగట్టిన బీఆరెస్ ఓటర్లు కారు గుర్తుకే ఓటేశారని అంటున్నారు.మరో విశ్లేషణ ప్రకారం బీఆరెస్ ఓటు మెజార్టీ బీజేపీకి మళ్ళినప్పటికీ అందులో సగం కాంగ్రెస్‌కు మళ్ళినా ఫలితాలు కాంగ్రెస్‌కే అనుకూలంగా ఉంటాయని అంటు న్నారు. రాష్ట్రంలో బీజేపీ కంటే కాంగ్రెస్ బలమైన పార్టీగా ఉన్నందున బీఆరెస్ ఓటు బ్యాంకుకుతోడు తటస్థులు ఆ పార్టీ వైపు కొంతశాతం మళ్ళినా బీజేపీ కంటే కాంగ్రెస్ ముందంజలో ఉండే అవకాశాలున్నాయి. ఈ కారణంగానే ఎన్నికల ప్రచారం, తాజా పోలింగ్ సందర్భంగా బీజేపీ, కాంగ్రెస్ మధ్యే ప్రధాన పోటీ జరిగి మూడవ పక్షమైన బీఆరెస్ ఫలితాలను నిర్ణయించే ప్రధాన పాత్రలోకి పరకాయ ప్రవేశం చేసిందంటున్నారు. ఈ విశ్లేషణే నిజమైతే బీఆరెస్ శకం ముగిసి రానున్న రోజుల్లో కాంగ్రెస్, బీజేపీ మధ్య నువ్వానేనా అనే స్థాయిలో పోటీ పెరుగనున్నది. ఇది ఒక ప్రమాదకర పరిస్థితికి రాష్ట్రాన్ని తీసుకుపోయే ప్రమాదం ఉందని ప్రగతిశీల శక్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ఈ అంచనా కాకుండా నిశ్శబ్ద ఓటింగ్ అనూహ్య ఫలితాలకు దారితీస్తే తప్ప కాంగ్రెస్, బీజేపీని కాదని కొన్ని స్థానాల్లోనైనా బీఆరెస్ విజయం సాధిస్తుందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

అక్కడ స్నేహపూర్వక పోటీ?

అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు, రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన పరిణామాల నేపథ్యంలో ఎంఐఎం తన పాత దోస్త్ అయిన బీఆరెస్‌తో అదే స్నేహం కొనసాగిస్తుందా? లేదా? అనేది తాజాగా సందిగ్ధంగా మారింది. బీఆరెస్‌తో శత్రుత్వం లేకపోయినా మరో వైపు అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్‌తో సాన్నిహిత్యం పెరుగుతోందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఈ నేపథ్యంలో ఎంఐఎంతో ప్రస్తుతానికి కాంగ్రెస్, బీఆరెస్ రెండు పక్షాలు దోస్తీ కొనసాగిస్తుండగా అధికార పార్టీకి దగ్గరవుతున్నారు. అయినప్పటికీ రెండు పార్టీలు హైదరాబాద్ పార్లమెంటు స్థానంలో తమ అభ్యర్థులను పోటీపెట్టినప్పటికీ అది స్నేహపూర్వక పోటీగానే భావించాల్సి ఉంటుందని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. ఎంఐఎం తరుపున ఆ పార్టీ నేత అసదుద్దీన్ పోటీచేయగా ఆయనపై మాధవీలతను బరిలో దింపి బీజేపీ సవాలు విసిరింది. కాంగ్రెస్ నుంచి ఎండీ వలీఉల్లా సమీర్, బీఆరెస్ నుంచి గడ్డం శ్రీనివాస్ యాదవ్ పోటీలో నిలిచినప్పటికీ ఎఐఎం, బీజేపీ మధ్య ప్రధాన పోటీ సాగిందని ఓటింగ్ సరళిని అంచనా వేసినవారు చెబుతున్నారు.

# ఇదేనా మహిళలకు ఇచ్చే గౌరవం?




న్యూఢిల్లీ : మహిళాభ్యున్నతికి పెద్దపీట వేస్తానంటూ బీజేపీ ఇచ్చిన హామీలు గాలిలో కలిసిపోయాయి. నిజానికి ప్రధాని మోడీ పాలనలో మహిళలపై హింస మరింతగా పెరిగిపోయింది. అసోసియేషన్' ఫర్ డెమొక్రాటిక్ రిఫార్మ్స్, నేషనల్ ఎలక్షన్ వాచ్ ఇటీవల విడుదల చేసిన నివేదిక ప్రకారం మహిళలపై నేరాలకు సంబంధించిన 134 మంది ఎంపీలు, ఎమ్మెల్యేలు కేసులు ఎదుర్కొంటున్నారు. వీరిలో బీజేపీ ప్రజాప్రతినిధుల సంఖ్య అధికంగా (44) ఉంది. అత్యాచారాలు, వేధింపులు వంటి ఆరోపణలు ఎదుర్కొంటున్న వారికి రక్షణ కల్పించడంలో బీజేపీ ఏ వెనుకంజ వేయడం లేదు. బీజేపీ వెబ్‌సైట్ చూస్తే అందులో నారీశక్తి ప్రస్తావన పదేపదే కన్పిస్తుంది. మహిళలపై వివక్షను తొలగించాల్సిన అవసరం ఉంది. బాలికలపై ప్రత్యేక శ్రద్ధ కనబరచాలని ఉద్బోధిస్తుంది. కానీ ఇవి మాటలకే పరిమితం బీజేపీ నేతలు తరచుగా తమ మహిళా సహచరులను కించపరిచే వ్యాఖ్యలతో నొప్పిస్తుంటారు. ప్రతిపక్షంలో ఉన్న మహిళా నేతలను కూడా వదిలిపెట్టరు.

ప్రధాని సైతం...

సాక్షాత్తూ ప్రధాని మోడీ 2018లో రాజ్యసభ ఎంపీ సోనియాగాంధీని ఉద్దేశించి 'వితంతువు' అని సంబోధించారు. రాజకీయ నాయకుల కుటుంబాలను కూడా ఆయన వదలలేదు. గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కాంగ్రెస్‌కు చెందిన త్రివేంద్రం ఎంపీ శశిథరూర్ భార్య సునందా పుష్కర్‌ను 'యాభై కోట్ల రూపాయల గర్ల్ ఫ్రండ్' అంటూ కించపరిచారు. దేశంలో మహిళలపై నేరాలు నానాటికీ పెరిగిపోతున్నాయి. 2021లో 60 లక్షల నేరాలు నమోదు కాగా వాటిలో 4,28,278 కేసులు మహిళలపై నేరాలకు సంబంధించినవే. 2016లో ఈ తరహా నేరాలు 3,38,954 నమోదయ్యాయి. అంటే ఆరు సంవత్సరాల వ్యవధిలో మహిళలపై నేరాల కేసులు 26.35 శాతం పెరిగాయి. అదేవిధంగా జాతీయ నేర రికార్డుల బ్యూరో (ఎన్‌సీఆర్‌బీ) 2015-2020 మధ్యకాలంలో దళిత మహిళలపై తెలిపిన వివరాల ప్రకారం కేసుల సంఖ్య 45 శాతం పెరిగింది. దీనిని బట్టి చూస్తే ప్రతి రోజూ దేశంలో దళిత మహిళలు, బాలికలపై అత్యాచారాలకు సంబంధించి 10 కేసులు నమోదవుతున్నాయి. ఈ అకృత్యాలలో బీజేపీ, దాని మిత్రపక్షాల నాయకుల పాత్ర ఎంత?

తలవంపులు తెచ్చిన హత్రాస్ ఘటన

మహిళలపై అఘాయిత్యాలు, ప్రసవాలు జరుగుతున్నప్పటికీ బీజేపీ స్పందన అంతంతమాత్రంగానే ఉంటుంది. ఉత్తరప్రదేశ్‌లో ఓ దళిత యువతిపై ఆందోళన, హత్యకు సంబంధించిన హత్రాస్ కేసులో ఆ పార్టీ వైఖరికి అద్దం పడుతోంది. 2020లో దళిత బాలికపై అగ్రకుల ఠాకూర్ వర్గానికి చెందిన నలుగురు కామాంధులు దాడి చేసి చిత్రహింసలు పెట్టారు. ఈ ఘటన వెలుగులోకి వచ్చిన తర్వాత బాలిక కుటుంబసభ్యులకు బెదిరింపులు అధికమయ్యాయి. చివరికి ఆమె మృతదేహాన్ని దహనం చేయడానికి కూడా కుటుంబసభ్యులను అనుమతించ లేదు. రాత్రికి రాత్రే ఆ మృతదేహాన్ని పోలీసులు బలవంతంగా దహనం చేశారు.కేసు విచారణ సమయంలో సాక్షులను కూడా బెదిరించారు. భయపెటారు. చివరికి కేసులో ఒకే ఒక వ్యక్తికి శిక్ష పడింది. నలుగురు నిర్దోషులుగా బయటపడ్డారు. చనిపోవడానికి ముందు ఆ బాలిక మెజిస్ట్రేట్ ఎదుట నలుగురు కామాంధులకు వ్యతిరేకంగా మరణ వాంగ్మూలం ఇచ్చినప్పటికీ ఫలితం లేకపోయింది. హత్రాస్ ఘటనపై వార్తలు వచ్చాయి ఇద్దరు పాత్రికేయులు, ఒక ట్యాక్సీ డ్రైవర్‌తో సహా ముగ్గురు ముస్లింలు ప్రయ త్నించగా వారిని అరెస్టు చేసి మూడు సంవత్సరాల పాటు జైలులో ఉంచారు.పైగా ఈ ఉదంతాన్ని మసిపూసి మారేడుకాయ చేసేందుకు యోగి ఆదిత్యనాథ్ ప్రభుత్వం ప్రయత్నించింది. అసలు దళిత బాలికపై అత్యాచారం జరగలేదని విదేశీ మీడియా కథనాలు వచ్చేలా ప్రజాసంబంధాల సంస్థలను ఉపయోగించుకుంది. మొత్తంమీద హత్రాస్ ఘటన దేశానికే తలవంపులు తెచ్చింది.

కామాంధులకు అండ దండ

2002లో గుజరాత్‌లో జరిగిన మారణహోమం సందర్భంగా జరిగిన బిల్కిస్ బానో కేసును గుర్తుకు తెచ్చుకుందాం. బిల్కిస్‌పై పైశాచికంగా అత్యాచారం జరిపిన కామాంధులకు న్యాయస్థానం జైలుశిక్ష విధించగా, గుజరాత్‌లోని బీజేపీ ప్రభుత్వం వారికి క్షమాభిక్ష ప్రసాదించి విడుదల చేసింది. అయితే సుప్రీం ఈ నిర్ణయాన్ని కొట్టివేసింది. దీనికి ముందు జైలు నుండి విడుదలైన రేపిస్టులకు వీహెచ్‌పీ పూలదండలు, మిఠాయిలతో స్వాగతం పలికారు. గత సంవత్సరం గుజరాత్‌లో ఈ దుండగులు బీజేపీ ఎంపీ, ఎమ్మెల్యేతో కలిసి ఒకే వేదికను పంచుకున్నారు. గర్భవతిగా ఉన్నప్పుడు బిల్కిస్ బానోపై సామూహిక అత్యాచారం జరిపారు. మూడు సంవత్సరాల కుమార్తె సహా ఆమె కుటుంబంలోని ఏడుగురు సభ్యులను హతమార్చారు. బిల్కిస్ బానో ఉదంతాన్ని బట్టి అత్యాచారాలకు గురైన వారికి బీజేపీ, సంఘ్పవార్ ఏ విధంగా కొమ్ము కాస్తున్నాయో అర్థమవుతుంది.

వీరంతా ఎన్డీఏ నాయకులే

ఇటీవల కర్ణాటకలో రాజకీయ ప్రకంపనలు రేపిన ఉదంతాన్ని తీసుకుందాం. ఎన్డీఏ భాగస్వామ్యపక్షమైన జేడీఎస్‌కు చెందిన సిట్టింగ్ ఎంపీ ప్రజ్వల్ రేవణ్ణ రాసలీలకు సంబంధించి మూడు వేల వీడియో టేపులు బయటపడ్డాయి. ఈ వ్యవహారంపై పెద్ద ఎత్తున దుమారం రేగడంతో ఆయన దేశాన్ని విడిచి పారిపోయారు.ఎంపీ బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్‌తో సహా పలువురు బీజేపీ నేతలపై కూడా వేధింపుల ఆరోపణలు ఉన్నాయి. ఆ పార్టీ నాయకులు కుల్దీప్

# తీర్పెటు?..

హైదరాబాద్,భిన్నమైన తీర్పునిచ్చే వరంగల్,ఖమ్మం, మానుకోట ఓటరు ఈ ఎన్నికల్లో తన ప్రత్యేకతను నిలబెట్టుకుంటారా? సాధారణ తీర్పుతో సరిపెట్టుకుంటారా? అనే చర్చ సాగుతోంది. తాజా పార్లమెంటు ఎన్నికల్లో ఈ మూడు స్థానాల్లో తమ అభిప్రాయాన్ని ఓటరు ఈవీఎంలలో నిక్షిప్తం చేశారు.జూన్ 4వ తేదీన ఫలితాలకంటే ముందుగా ఓటింగ్ సరళినిబట్టి ఓటరు తీర్పు ఎలా ఉంటుందనే అంచనాలు వేస్తున్నారు. బీఆరెస్ సిట్టింగ్ స్థానాలుగా ఉన్న ఈ నియోజకవర్గాల్లో ఈ దఫా ఫలితాలు తారుమారైతాయని భావిస్తున్నారు. రాష్ట్రంలోని మిగిలిన ప్రాంతాలతో పోల్చితే ఇక్కడ వనంగల్లో కాంగ్రెస్, బీజేపీ మధ్య, మిగిలిన మానుకోట, ఖమ్మంలో కాంగ్రెస్, బీఆరెస్ మధ్య పోటీ జరిగినట్లు భావిస్తున్నారు.

వరంగల్లో కాంగ్రెస్, బీజేపీ మధ్య పోటీ

ఎస్సీ రిజర్వుడు స్థానమైన వరంగల్ పార్లమెంటు నియోజకవర్గం పరిధిలో కాంగ్రెస్, బీజేపీ మధ్య పోటీ జరిగినప్పటికీ బీఆరెస్ తాను ఉన్నానంటూ పోటీకొచ్చింది. ఈ నియోజకవర్గంలో కాంగ్రెస్ నుంచి కడియం కావ్య, బీజేపీ నుంచి ఆరూరి రమేష్, బీఆరెస్ నుంచి మారపల్లి సుధీర్ కుమార్ పోటీ చేశారు.ఈ నియోజకవర్గంలో పార్టీల బలాబలాలు, పట్టును పరిశీలిస్తే కాంగ్రెస్, బీఆరెస్ మధ్య నువ్వానేనా అనే రీతిలో పోటీ ఉండాల్సి ఉండగా తెరపైకి బీజేపీ రావడం చిత్రమైన రాజకీయ పరిణామంగా భావిస్తున్నారు.ఈ నియోజకవర్గ పరిధిలోని ఏడు అసంబ్లీ సెగ్మెంట్లు పాలకుర్తి, వర్ధన్నపేట, వరంగల్ తూర్పు, వరంగల్ పశ్చిమ, స్టేషన్ ఘన్ పూర్, పరకాల, భూపాలపల్లి ఉన్నాయి. ఈ ఏడు స్థానాల్లో ప్రస్తుతం కాంగ్రెస్ ఎమ్మెల్యేలే ప్రాతినిధ్యం వహిస్తున్నారు. తాజా పార్లమెంటు ఎన్నికలు వారికి పరీక్షగా మారనున్నాయి. పార్టీకి కూడా అనుకూల పరిస్థితులున్నాయి. ఈ స్థానంలో బీజేపీ బలమైన పోటీ ఇచ్చినప్పటికీ కాంగ్రెస్ తన బలాన్ని నిలబెట్టుకునేందుకు తీవ్రంగా ప్రయత్నించింది.బీఆరెస్ తన స్థానాన్ని పదిలపరుచుకుంటే ఇక్కడ కాంగ్రెస్ విజయం నల్లేరు మీద నడకగా చెప్పవచ్చు. కానీ, బీఆరెస్ తన పట్టు అనుకున్న స్థాయిలో నిలబెట్టుకోకపోవడమే కాకుండా క్రాస్ ఓటింగ్ ప్రభావంతో విజయం పై ప్రభావం కనబరుస్తుందని భావిస్తున్నప్పటికీ బీజేపీతో పోటీపడి కాంగ్రెస్ పట్టునిలబెట్టుకుంటుందని అంచనా వేస్తున్నారు. ఇదిలా ఉండగా గత మూడు వరుస ఎన్నికల్లో ఈ నియోజకవర్గంలో బీఆరెస్ గెలిచిన విషయం గమనార్హం.

వరంగల్ నియోజకవర్గంలో 64 శాతం

వరంగల్ పార్లమెంటు నియోజకవర్గంలో 64.08 శాతం పోలింగ్ జరిగినట్లు రిటర్నింగ్ అధికారి, వరంగల్ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య తెలిపారు. పూర్తి స్థాయి వివరాల తర్వాత ఖచ్చితమైన పోలింగ్ శాతం ప్రకటించనున్నారు. స్టేషన్ ఘన్ పూర్ 74.64శాతం, పాలకుర్తి 68.41 శాతం, పరకాల 70.20 శాతం, వరంగల్ పశ్చిమ 47శాతం, వరంగల్ తూర్పు 59.43 శాతం, వర్ధన్నపేట 66.43శాతం, భూపాలపల్లి 65శాతం పోలింగ్ నమోదైంది.

మానుకోటలో కాంగ్రెస్ వర్సెస్ బీఆరెస్

మానుకోటలో గత రెండు పర్యాయాలు బీఆరెస్ ఈ స్థానాన్ని దక్కించుకున్నది. ఈ సారి ఫలితం మారుతోందంటున్నారు. పోటీ కాంగ్రెస్, బీఆరెస్ మధ్య ఉన్నట్లు చెబుతున్నారు. ఈ నియోజకవర్గంలో బీజేపీ పాత్ర పెద్దగా లేదని చెబుతున్నారు. కాంగ్రెస్ నుంచి పోరిక బలరామ్ నాయక్, బీఆరెస్ నుంచి సిట్టింగ్ ఎంపీ మాలోత్ కవిత, బీజేపీ నుంచి అజ్మీరా సీతారామ్ నాయక్ పోటీ చేశారు. కాంగ్రెస్, బీఆరెస్ మధ్య పోటీ ఉన్నప్పటికీ కాంగ్రెస్ కు అనుకూల పరిస్థితులున్నాయి.అయితే బీఆరెస్ కూడా తన పట్టునిలబెట్టుకునేందుకు తీవ్రంగా పోటీపడినట్లు చెబుతున్నారు. ఈ పార్లమెంటు నియోజకవర్గ పరిధిలోని అసెంబ్లీ స్థానాలు కాంగ్రెస్ ఖాతాలో ఉన్నాయి. ఈ నియోజకవర్గ పరిధిలో మహబూబాబాద్,డోర్నకల్, నర్సంపేట, ములుగు, ఇల్లందు, పినపాక,భద్రాచలం నియోజకవర్గాలున్నాయి. ఈ ఏడు సెగ్మెంట్లలో కాంగ్రెస్ ఎమ్మెల్యేలున్నందున పట్టునిలబెట్టుకునేందుకు తీవ్రంగా కృషి చేశారు.మహబూబాబాద్ నియోజకవర్గంలో పోలింగ్ మహబూబాబాద్ పార్లమెంటు నియోజకవర్గంలో సాయంత్రం 5 గంట వరకు 68.6శాతం పోలింగ్ నమోదైందీ. డోర్నకల్ 70.86%,మహబూబాబాద్ -67.19%,- నర్సంపేట 73.01%, ములుగు -67.92 %, -పినపాక -65.91%,-ఇల్లందు -69.11%, భద్రాచలం - 64.72% పోలింగ్ నమోదైంది.

ఖమ్మంలో కాంగ్రెస్, బీఆరెస్ మధ్య పోటీ

ఖమ్మం పార్లమెంటు నియోజకవర్గం బీఆరెస్ సిట్టింగ్ స్థానం. సిట్టింగ్ ఎంపీ నామా నాగేశ్వర్రావు, కాంగ్రెస్ నుంచి రామసహాయం రఘురామిరెడ్డి, బీజేపీ నుంచి తాండ్ర వినోద్ రావు పోటీచేస్తున్నారు. ఈ నియోజకవర్గంలో ఎమ్మెల్యేలు ఇతర పార్టీలకు చెందిన వారుండగా గత ఎన్నికల్లో బీఆరెస్ పోటీ చేసి ఆశ్చర్యానికి గురిచేసింది. మరి ఈ సారి ఫలితాలెలా ఉంటాయని చర్చసాగుతోంది. ఈ నియోజకవర్గంలోని అసెంబ్లీ స్థానాలన్నీ కాంగ్రెస్ ఎమ్మెల్యేలున్నారు. ఒక్క స్థానం కూడా లేని బీఆరెస్ పార్టీ బలంగానే ఉన్నది. కాంగ్రెస్, బీఆరెఎస్ మధ్య పోటీ గట్టిగానే ఉన్నప్పటికీ కాంగ్రెస్ కు అనుకూల పరిస్థితులన్నట్లు చెబుతున్నారు. ఈ జిల్లా నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న ముగ్గురు మంత్రులకు ఇది ప్రతిష్టాత్మకంగా మారింది.

# ముందు జాగ్రత్తలే మేలు

హైదరాబాద్,వేసవిలో అగ్ని ప్రమాదాలు జరిగే అవకాశం ఎక్కువ. దీనికి ముందస్తు చర్యలు తీసుకోకపోవడం ఒక కారణమైతే.. అగ్నిమాపక సిబ్బంది సిద్ధంగా ఉన్నా సమాచారం ఇవ్వడంలో ఆలస్యం కారణంగా మవడం భారీ నష్టం సంభవిస్తోంది. గోదాములు, నివాస గృహాలు, పాఠశాలలు, ఆసుపత్రులు, చిన్న పరిశ్రమల్లో అగ్ని ప్రమాదం జరిగినప్పుడు అగ్నిమాపక సిబ్బంది వచ్చి మంటలు ఆర్పేలోపే జరగాల్సిన నష్టం జరిగిపోతోంది. పాఠశాలలు, ఆసుపత్రులు, షాపింగ్‌మాల్స్, గోదాములు, తాత్కాలిక పందిర్లలో ఎక్కువ ప్రమాదాలు విద్యుదాఘాతంతో జరిగే అవకాశం ఉంది. పాఠశాలలు, షాపింగ్‌మాల్స్, ఆసుపత్రుల్లో అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు క్షేమంగా తప్పించుకునేందుకు వీలుగా చర్యలు తీసుకుని, అందరికీ కనిపించే ప్రదేశంలో ఉంచాలన్నారు. అధిక విద్యుత్తు వాడుతున్న పరిశ్రమలు వందల్లోనే ఉన్నాయి. వేసవిలో పరిశ్రమల్లో అజాగ్రత్త వహిస్తే భారీగా నష్టం జరిగే అవకాశం లేకపోలేదు. ఇలాంటి సమయంలో మంటలు వ్యాపించకుండా జాగ్రత్త పడితే ప్రమాదాన్ని అరికట్టే అవకాశం ఉంటుందని అగ్నిమాపక అధికారులు అన్నారు. ఈ వేసవిలో ఆయా సంస్థలు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రమాదకరమైన వస్తువులు, రసాయనాలు, త్వరగా మండే స్వభావం ఉన్న పరిశ్రమలు తప్పని సరిగా జనావాసాలకు దూరంగా పారిశ్రామిక ప్రాంతాల్లో మాత్రమే స్థాపించాలి. పరిశ్రమల్లో యంత్రాలకు, సరకు, ముడి సరకు నిల్వలను వేర్వేరు గదుల్లో ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రమాదం జరిగినప్పుడు అగ్ని కీలలు పరిశ్రమ మొత్తం వ్యాపించక ముందే పొగను గుర్తించి హెచ్చరించే పరికరాలు అందుబాటులోకి వచ్చాయి. నిప్పును గుర్తించగానే ఇతర కార్మికులను హెచ్చరించేందుకు అలారం అందుబాటులో ఉంది. పరిశ్రమలో కప్పుల నుంచి నీటి జల్లులు కురిపించే పరికరాలు లభిస్తున్నాయి. వీటితో పాటు అత్యాధునిక సాంకేతిక సాధనాలతో ప్రమాదాలను అరికట్టవచ్చిన అన్నారు. ఆయా పరిశ్రమలు లేదా సంస్థలు ఎండా కాలంలో ప్రమాదాల నివారణకు తగినంత నీరు, అగ్నిమాపక సాధనాలను సిద్ధంగా ఉంచుకోవాలన్నారు.

# జట్టుగా ఇండియా బ్లాక్.. ఎస్పి - కాంగ్రెస్ ఐక్యతారాగం



లక్నో : ఉత్తర ప్రదేశ్ రాజకీయాల్లో అనూహ్య మార్పు ప్రారంభమైంది. ఎస్పి - కాంగ్రెస్ కూటమి ఐక్యతారాగాన్ని ఆలపిస్తోంది. సర్దుబాట్ల తర్వాత అఖిలేశ్, రాహుల్ హవా నడుస్తోంది. 2017 అసెంబ్లీ ఎన్నికల్లో ఎస్పి %-% కూటమి విఫలమైన తర్వాత రెండు పార్టీలు గుర్తించబడ్డాయి. ఇప్పుడు కలిసి పోటీకి దిగటంతోపాటు విజయం సాధించాలన్న పట్టుదల ఆ రెండు పార్టీల్లోనూ మొదలైంది. అమేథీ, రారుబరేలీ స్థానాలను కైవసం చేసుకునే దిశగా ఇరు పార్టీల కార్యకర్తలు మైదానంలో ఒక జట్టుగా పని చేస్తున్నట్టు సంకేతాలిస్తున్నారు. కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంకా గాంధీ వాద్రా అమేథీ, రారుబరేలీలలో బ్యాక్-టు-బ్యాక్ కార్నర్ సమావేశాలు, ర్యాలీలతో దూసుకెళ్తున్నారు. ఆమె బహిరంగ కార్యక్రమాలతో సమాజ్‌వాదీ పార్టీకి చెందిన రెడ్ క్యాప్ క్యాడర్‌లో జోష్‌ను ప్రారంభించారు. 2017లో పొత్తుల హడావుడి అట్టడుగు స్థాయికి చేరుకోలేక పోయిందని, కాగితాలపైనే మిగిలిపోయిందని పలువురు నేతలు అభిప్రాయపడ్డారు. ఈసారి మాత్రం అందుకు లేదని ఇక్కడి ఎస్పీ, కాంగ్రెస్ కార్యకర్తలు అంటున్నారు.వెంటనే కాంగ్రెస్‌కు ఇచ్చిన 17 స్థానాల్లోని ఆఫీస్ బేరర్లు, ముఖ్య నేతలతో సమావేశాన్ని ఏర్పాటు చేసి.. 'మీ పార్టీ ఎన్నికల్లో పోరాడండి' అని బరేలీ జిల్లా అధినేత వీరేంద్ర యాదవ్ ప్రకటించారు. రారుబరేలీలో రాహుల్ గాంధీ, అమేథీలో కిషోరీ లాల్ శర్మను విజయం వైపు నడిపించటానికి సర్వశక్తులు ఒడ్డినట్టు చెప్పారు. బిజెపితో ప్రజలు విసిగిపోయారని, రారుబరేలీలో రాహుల్ గాంధీ రికార్డు మెజార్టీతో గెలుస్తారని, అమేథీలో శర్మ మంచి మెజార్టీతో గెలుస్తారని ఎస్పీ, కాంగ్రెస్ కార్యకర్తలు నమ్మకంగా ఉన్నారని చెప్పారు. ఇక్కడి ఎస్పీ కార్యకర్తలు కూడా కాంగ్రెస్ పార్టీ వాగ్దానాలు, హామీ కార్డులను ప్రజల్లోకి తీసుకెళ్తున్నారు. రెండు నియోజకవర్గాల్లో మీడియా ప్రచారంలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకుడు అన్ను అవస్తీ మాట్లాడుతూ రారుబరేలీ, అమేథీలలో ఎస్పి కార్యకర్తలు గాంధీ కుటుంబంతో సన్నిహితంగా, కుటుంబ పరంగా, చాలా భావోద్వేగ అనుబంధాన్ని కలిగి ఉన్నారని, ఉత్సాహంగా ప్రచారంలో పాల్గొంటున్నారని చెప్పారు.రాయ్‌బరేలీలో ఎస్పి జిల్లా మాజీ అధ్యక్షుడు రామ్ నరేష్ యాదవ్ మాట్లాడుతూ తమ కార్యకర్తలు కాంగ్రెస్ కార్యకర్తల మాదిరిగానే ఉత్సాహంగా ఉన్నారని, రారుబరేలీ, అమేథీలలో ఇండియా వేదిక అభ్యర్థులు భారీ విజయం సాధించేందుకు కృషి చేశారని తెలిపారు. రారుబరేలీ నియోజకవర్గం ఐదు అసెంబ్లీ సెగ్మెంట్లను కలిగి ఉంది. బచ్రావాన్ హర్‌చంద్‌పూర్, రారు బరేలీ, ఉంచాహార్, సరేని. అమేథీ పార్లమెంటరీ నియోజకవర్గం తిలోయి, సలోన్, జగదీష్‌పూర్, గౌరీగంజ్, అమేథీ అసెంబ్లీ సెగ్మెంట్‌లను కలిగి ఉంది. 10 అసెంబ్లీ సెగెంట్లలో ఆరుగురు ఎస్పీ ఎమ్మెల్యేలు ఉండగా, వారిలో ఇద్దరు బిజెపికి మద్దతు పలికారు. సాంప్రదాయకంగా ఎస్పి పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్‌కు నిశ్శబ్దంగా మద్దతునిస్తుంది, గాంధీ కుటుంబానికి అండగా నిలుస్తుందని ఎస్పి శ్రేణులు అంటున్నాయి. ఈసారి రెండు పార్టీల మధ్య ప్రకటిత పొత్తు ఉండటంతో రెండు పార్టీల కార్యకర్తల మధ్య సమన్వయం ప్రారంభమైంది.ఏదైనా ర్యాలీ లేదా కార్నర్ మీటింగ్‌లో రెండు పార్టీల కార్యకర్తలు మమేకమవుతున్నారు. గౌరీగంజ్‌లోని కాంగ్రెస్ కార్యాలయం ప్రధాన గేటుపై రెండు పార్టీల జెండాలు ఉన్నాయి. ఆ ఎక్కడ చూసినా రెండు పార్టీల జెండాలే దర్శనమిస్తున్నాయి. ప్రియాంక గాంధీ లేదా కిషోరి లాల్ శర్మ లేదా ఇతర కాంగ్రెస్ నాయకులు ప్రసంగించే ఏదైనా కాంగ్రెస్ బహిరంగ సభకు ప్రత్యేక సంఖ్యలో ఎస్పి కార్యకర్తలు హాజరవుతున్నారు. ఇది కేవలం పార్టీ ఆఫీస్ బేరర్లు, కార్యకర్తలకే పరిమితం కాలేదని చెప్పారు. మద్దతుదారులు కూడా పొత్తుపై ఉత్సాహంగా ఉన్నారు. అమేథీలోని షాఘర్ గ్రామానికి చెందిన కమలేష్ యాదవ్ మాట్లాడుతూ తాను అఖిలేశ్ యాదవ్‌కు గట్టి మద్దతుదారునని, కాంగ్రెస్‌తో పొత్తు పెట్టుకున్నందున తన ఓటు, మద్దతు కాంగ్రెస్‌కేనని చెప్పారు. ఈ రెండు పార్లమెంట్ స్థానాల్లో బ్రాహ్మణ, యాదవుల జనాభా ఉంది. రారుబరేలీలో బిజెపి అభ్యర్థి దినేష్ ప్రతాప్ సింగ్‌పై రాహుల్ గాంధీ పోటీ చేస్తుండగా, గాంధీ కుటుంబ సన్నిహితుడు లాల్ శర్మ అమేథీలో బీజేపీ అభ్యర్థి స్మృతి ఇరానీపై పోటీ చేస్తున్నారు. ఈ రెండు నియోజకవర్గాలకు మే 20న ఐదో దశ పోలింగ్ జరగనుంది.

# మోదీ సీట్లో ఎవరు.. మోదీపై ప్రజల్లో పెరుగుతున్న అసంతృప్తి..!

హైదరాబాద్,'బీజేపీలో అన్నీ తానై నడిపిస్తున్న ప్రధాని మోదీ తర్వాత ఆయన రాజకీయ వారసత్వాన్ని కొనసాగించేది ఎవరు?' అయితే, ప్రధాని మోదీపై ప్రజల్లో అసంతృప్తి పెరుగుతున్నదని, మోదీ వారసుడు ఎవరన్న దానిపై బీజేపీలోనూ పెద్దఎత్తున చర్చ మొదలైందని బ్రిటిష్ వీక్లీ మ్యాగజైన్ 'ది ఎకానమిస్ట్' ఓ ప్రత్యేక కథనంలో. మోదీ వల్ల బీజేపీకి ఓ రకంగా నష్టమేనని వార్తాపత్రిక.. దానికి గల కారణాలనూ వివరించింది. అలాగే, మోదీకి వారసుడిగా ఎవరు అర్హులో కూడా చర్చించారు. మ్యాగజీన్ కథనంలో ప్రధానాంశాలు సమగ్రంగా..

కేజ్రీవాల్ ప్రశ్నతో చర్చ మొదలు..

'మోదీ తర్వాత ఆయన వారసుడిగా ఎవరు ఉంటారు? ప్రధానిగా ఎవరు బాధ్యతలు చేపడుతారు?' అని గతవారం కేజ్రీవాల్ ప్రశ్నించారు. 75 సంవత్సరాలు నిండిన నేతలకు రిటైర్మెంట్' ప్రకటించి పంపించే సంప్రదాయం బీజేపీలో ఉందని గుర్తుచేసిన కేజ్రీవాల్.. మరికొన్నాళ్లలో 75 ఏళ్లు పూర్తిచేసుకోబోతున్న ప్రధాని మోదీ ఆ సంప్రదాయాన్ని కూడా పాటిస్తారా? అని ప్రశ్నించారు. బీజేపీ సీనియర్లు ఎల్‌కే అద్వానీ, మురళీ మనోహర్ జోషి, సుమిత్ర మహాజన్‌ను వయసు ప్రాతిపదికన బలవంతంగా పక్కనపెట్టిన ఈ సందర్భంగా ఆయన గుర్తుచేశారు.మోదీ తర్వాత ఆయన వారసుడిగా కేంద్ర హెూంమంత్రి అమిత్ షా పగ్గాలు చేపడుతారని, షాను ప్రధానిని చేయడానికే మోదీ ఓట్లు అడుగుతున్నారని చెప్పారు. ఒప్పందం షా కూడా వెంటనే స్పందించారు. 75 ఏళ్లు నిండిన తరవాత నరేంద్ర మోదీని బీజేపీ రాజ్యాంగంలో ఎక్కడా రాయలేదు. తదుపరి ఐదేండ్లు కూడా ప్రధానిగా నరేంద్ర మోదీనే కొనసాగిస్తారని చెప్పుకొచ్చారు. అయితే, గడిచిన నాలుగు దశల ఎన్నికల్లో ఓటింగ్ శాతం క్రమంగా తగ్గుతుండటం, ప్రచారంలో ముస్లింలను బద్నాం చేస్తూ హిందూత్వాన్ని ముందరేసుకోవడానికే మోదీ మొగ్గు చూపడం.. వెరసి మోదీ పట్ల ప్రజల్లోనూ అంతకంతకు అసంతృప్తి, విసుగు పెరుగుతున్నది. ఈ కేజ్రీవాల్ లేవనెత్తిన 'మోదీ తర్వాత..' ప్రశ్న ప్రాధాన్యతను సంతరించుకుంది. బీజేపీలోనూ ఈ చర్చ క్రమంగా పెరుగుతున్నట్టు ఆ పార్టీ వర్గాల ద్వారా తెలిసింది.

భవిష్యత్తులో బీజేపీకి నష్టమే!

2019 ఎన్నికల్లో బీజేపీ భారీ మెజారిటీతో గెలిచింది. మోదీని చూస్తే బీజేపీకి చాలామంది ఓట్లేశారు. అయితే, ఈ విషయమే భవిష్యత్తులో బీజేపీకి నష్టదాయకంగానూ మారొచ్చు. ఒకవేళ ప్రధాని మోదీ రిటైర్మెంట్ (వయసురీత్యా లేదా ఆరోగ్య కారణాల వల్ల కూడా) తీసుకొని ఇప్పటికిప్పుడు రాజకీయాలకు దూరంగా ఉంటే, మిత్రపక్షాలు బీజేపీతో ఇప్పుడు ఉన్నంత సఖ్యతగా ఉంటాయా? అనేది సందేహమే.ఓటర్ల మద్దతు బీజేపీకి ఎలా ఉంటుందన్నది కూడా ప్రశ్నే. అందుకే, మోదీ వారసుడిని నిర్ణయించడం ఆ పార్టీ అధిష్ఠానానికి ఇప్పుడు సవాలుగా మారింది. ఒకవేళ, తదుపరి ప్రధాని అభ్యర్థిని నిర్ణయించడం జరిగితే,



అది బీజేపీకి అంత సులభం కాకపోవచ్చు. ఆరెస్సెస్‌తో పాటు బీజేపీకి నిధులను సమకూరుస్తున్న బిజినెస్ కమ్యూనిటీని కూడా ఆ పార్టీ పెద్దలు ఈ విషయంపై సంప్రదింపులు జరుపుతున్నారు.

రేసులో వీళ్లు..

మోదీ వారసుడిగా రేసులో అమిత్ షా ముందుంటారు. 1980లో నుంచే మోదీకి ఆయన నమ్మకస్తుడు. మిత్రుడు. రాజకీయ వ్యూహకర్త. అయితే అమిత్ షాకు ప్రజల్లో కరిష్మా మాత్రం అంతగా చెప్పుకోదగ్గ స్థాయిలో లేదు. యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ కూడా ఈ రేసులో ప్రధానంగా కనిపిస్తారు. దేశంలో అత్యంత జనాభా కలిగినందుకు ఆయన సీఎం. దేశంలోనే అత్యంత ప్రజాధరణ కలిగిన సీఎంగానూ నిలిచారు. పైగా హిందూ మఠాధిపతి.ఆదిత్యనాథ్‌కు ఆరెస్సెస్ నుంచి మంచి సపోర్ట్ చిత్రం, బీజేపీలో ఆయన్ని వ్యతిరేకించే వారు కూడా ఎక్కువే. అయితే, అమిత్ షాకు ఉన్నట్టు యోగికి ఎకనమిక్ మేనేజ్‌మెంట్ అంతగా లేనట్టు చెప్తారు. అయితే, దీన్ని అధిగమించేందుకు యోగి తన ప్రయత్నాలను ముమ్మరం చేస్తున్నారు కూడా. ఇక ఈ రేసులో ఉన్న మూడో వ్యక్తి మంత్రి నితిన్ గడ్కరీ. ఈయనకు అటు ఆరెస్సెస్ సపోర్ట్‌తో పాటు బిజినెస్ మేనేజ్‌మెంట్‌లో కూడా మంచి అనుభవం ఉంది. అయితే, మోదీపై గడ్కరీ చేసిన కొన్ని వ్యాఖ్యలు ఆయన్ని బీజేపీ పార్లమెంటరీ బోర్డు ఉద్వాసనకు ఉద్దేశించి చేశాయి.

బీజేపీకి రెండు ఇబ్బందికరమే

రానున్న ఎన్నికల ఫలితాల్లో బీజేపీ ఆశాజనక ఫలితాలు సాధిస్తే, మోదీ రిటైర్మెంట్‌లో ఉండకపోవచ్చు. బీజేపీలో ఆయనే ఏకైక శక్తిగా మరింత బలోపేతం అవుతారు. ఎన్నికల్లో ఒకవేళ బీజేపీకి నిరాశజనక ఫలితాలు వస్తే, మోదీ రిటైర్మెంట్‌పై చర్చ ఊపందుకుంటుంది. వారసుడి పీఠం కోసం పోటీ పెరిగి పార్టీలో ముసలం పుట్టొచ్చు. ఈ రెండు పరిణామాలు ఒక విధంగా బీజేపీకి ఇబ్బందికరమే.

# ప్రధానిపై సానుకూలత అంతంతే..తేల్చి చెప్పిన 'గ్లోబ్‌స్కాన్' సర్వే

న్యూఢిల్లీ : ప్రధాని నరేంద్ర మోడీ పాలనలో ప్రపంచ దేశాల్లో భారత్ పేరు ప్రతిష్టలు ఇనుమడించాయంటూ అధికార బిజెపి కథనాలు రూపొందించినప్పటికీ వాటిలో ఏ మాత్రం వాస్తవం లేదని తాజా అధ్యయనం తేల్చింది. 2014 ముందే భారత్‌కు అంతర్జాతీయంగా మంచి పేరు ఉండేదని, ఇప్పుడది ఎండమావిగా మారిందని ఆ అధ్యయనం. 'గ్లోబ్‌స్కాన్' అనే సంస్థ మార్చి 29-ఏప్రిల్ 8 తేదీల మధ్య అమెరికా, బ్రిటన్, ఫ్రాన్స్ దేశా ల్లో ఓ సర్వే నిర్వహించింది. భారత్‌తో తమ దేశాల సంబం ధాలు పటిష్టంగా ఉండాలంటే ముందుగా అక్కడ మానవ హక్కులకు, ప్రజాస్వామ్యానికి రక్షణ లభించాల్సి ఉంటుందని సర్వేలో పాల్గొన్న 89% మంది కుండబద్దలు కొట్టారు.

హత్యా యత్నాలపై ఆందోళన

భారత్‌కు తమ దేశాల నుండి పారిశ్రామిక, ఇతర వాణిజ్య పెట్టుబడులు రావాలంటే ముందుగా ఆ దేశంలో మానవ హక్కులకు రక్షణ కల్పించడం అవసరమని 90 శాతం మంది స్పష్టం చేశారు. భారత సంతతికి చెందిన అమెరికా, కెనడా పౌరులను హతమార్చేందుకు భారత ప్రభుత్వం చేసిన ప్రయత్నాలపై వారు ఆందోళన వ్యక్తం చేశారు. ముస్లింలు భారత పౌరులుగా మారడానికి అవరోధంగా ఉన్న పౌరసత్వ సవరణ చట్టంపై సర్వేలో పాల్గొన్న ప్రతి నలుగురిలో ముగ్గురు అభ్యంతరాలు తెలిపారు. ముస్లింలు, బంగ్లాదేశ్ ఆఫ్ఘనిస్తాన్, పాకిస్తాన్ నుండి మన దేశానికి వచ్చిన మతపరమైన మైనారిటీ శరణార్థులకు త్వరితగతిన భారత పౌరసత్వం కల్పించేందుకు ఈ చట్టాన్ని ఉద్దేశించారు. వారు భారత్‌లో ఆరు సంవత్సరాలు నివసించి ఉండాలని, 2014 డిసెంబర్ 31 నాటికి దేశంలో ప్రవేశించి ఉండాలని షరతు పెట్టారు. ఈ చట్టాన్ని2019లోనే పార్లమెంట్ ఆమోదించింది ఈ సంవత్సరం మార్చిలో అమలు చేయబడింది. 'మోడీ ఎండమావి' పేరుతో రూపొందించిన ఈ సర్వేను మంగళవారం విడుదల చేశారు. నెదర్లాండ్స్ గ్రానింజెన్ యూనివర్సిటీ, లండన్ యూనివర్సిటీకి చెందిన స్కూల్ ఆఫ్ ఓరియంటల్ అండ్ ఆఫ్రికన్ స్టడీస్‌కు చెందిన విద్యావేత్తలు దీనిని నిర్వహించారు. సర్వేలో పాల్గొన్న వారిలో బ్రిటన్‌కు చెందిన 10 శాతం మంది, అమెరికాకు చెందిన 22 శాతం మంది మాత్రమే మోడీ పట్ల సానుకూలత వ్యక్తం చేశారు. అమెరికా యువతలో ఈ సానుకూలత మరింత తగ్గింది. సర్వేలో పాల్గొన్న అమెరికా యువతలో తొమ్మిది శాతమే



మోడీకి మద్దతు తెలపడం.

భారత్ ప్రయోజనాలు దెబ్బతింటున్నాయి

భారత ఆర్థిక, భౌగోళిక రాజకీయ ప్రయోజనాల రీత్యా ప్రపంచ దేశాల్లో దాని పేరు ప్రతిష్టలు ఇనుమడించాల్సిన అవసరం ఉందని ప్రధాని మోడీ సరిగానే చెప్పారని నివేదిక రూపకర్తల్లో ఒకరైన జార్జ్‌టౌన్ యూనివర్సిటీ ప్రొఫెసర్ ఇర్ఫాన్ నూరుద్దీన్ తెలిపారు. 'అయితే భారత్' పేరు ప్రతిష్టలను ఇనుమడింపజేశానని మోడీ చెప్పుకోవడం తప్పని మా సర్వేలో తేలింది. వాస్తవానికి మానవ హక్కులు, ప్రజాస్వామ్య విషయాల్లో భారత్ పనితీరు బాగా లేకపోవడం దాని ప్రయోజనాలను దెబ్బతీస్తోందని మా సర్వే నివేదిక' అని ఆయన చెప్పారు.

పిఎంఒ తెలిపిన మేరకే ఆ కథనాలు

మీడియాపై సెన్సార్‌షిప్ విధించడం, సామాజిక మాధ్యమాల్లో దుష్ప్రచారం వంటి చర్యల కారణంగా ప్రపంచ వేదికపై భారత్ పేరు ప్రతిష్టలను, గౌరవాన్ని మోడీ నాటకీయంగా పెంచుతున్న అభిప్రాయాన్ని కలిగి ఉందని సర్వే నివేదిక పేర్కొంది. 'ప్రధానమంత్రి కార్యాలయం నుండి అందిన మేరకు ప్రముఖ మీడియా సంస్థల కథనాలు అందించబడ్డాయి. అంతర్జాతీయ విషయాల్లో మోడీ పాత్రపై స్టోరీలు రూపొందించడం కోసం అవి ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నాయి. ఇవి అంతర్జాతీయ కవరేజీపై కొంత ప్రభావం చూపవచ్చు. ఎందుకంటే విదేశాల్లోని మీడియా సంస్థలు తరచూ తమ ప్రతినిధుల నుండి సేకరిస్తుంటాయి. వారిని జాతీయ మీడియా వాతావరణం ప్రభావితం చేసింది' అని సర్వే వ్యాఖ్యానించింది.

# అంచనాకు అందని ఓటరునాడి



హైదరాబాద్: ఓటరు నాడిని అంచనా వేయడం అంత సులువైన పనికాదని పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ మరోసారి నిరూపించింది. గతంలో ఓటు వేసిన తరువాత ఓటరు ఏదో ఒకరకంగా తానెవరివైపు మొగ్గుచూపారో చెప్పకనే చెప్పే పరిస్థితులు ఉండేవి. ఐదు నెలల క్రితం అసెంబ్లీకి జరిగిన ఎన్నికల్లో కానీ, సోమవారం లోక్‌సభకు జరిగిన ఎన్నికల్లో కానీ పోలింగ్‌బూత్‌కు వచ్చిన ఓటరు తన అభిప్రాయాన్ని వెల్లడించేందుకు సుముఖత చూపలేదు. ఫలితంగా అభ్యర్థులు, ఆయా పార్టీల్లో మరింత ఉత్కంఠ పెరిగింది. ఈ ఎన్నికలు ఎవరికి అనుకూలం, ఎవరికి ప్రతికూలం అన్నది ఓటింగ్ సరళిని బట్టి అర్థం చేసుకోవడం కష్టంగా మారింది. అయితే పార్టీలన్నీ తమకే అనుకూలమని చెప్పుకుంటున్నాయి. ఒక పార్లమెంట్ నియోజకవర్గంలో ఏడు అసెంబ్లీ సెగ్మెంట్లు ఉన్నాయి. అక్కడి మొత్తం ఓటర్లు, నమోదైన పోలింగ్ శాతం, అందులో పార్టీల వారీగా పోలైన ఓట్లను అంచనా వేయడం, అదీ మౌనముద్రలోకి జారుకున్న ఓటరు స్థితిని పరిగణనలోకి తీసుకొని అంచనా వేయడం దుర్లభమే అవుతుందని రాజకీయ పరిశీలకులకు చెప్తున్నారు. రాష్ట్రంలోని 17 లోక్‌సభ స్థానాలకు సోమవారం పోలింగ్ ముగిసిన తర్వాత ప్రజల్లో ఆసక్తికర చర్చ జరుగుతోంది. ఉదయం మందకొడిగా ప్రారంభమైన పోలింగ్ సాయంత్రానికి వేగం పుంజుకుని గత ఎన్నికల పోలింగ్ శాతాన్ని అందుకున్నది. ఆరేడు స్థానాల్లో రాష్ట్ర పోలింగ్ సగటు కన్నా ఎక్కువ పోలింగ్ శాతం నమోదైంది. పట్టణ ఓటరు కన్నా గ్రామీణ ఓటరే ఎక్కువ చైతన్యం ప్రదర్శించాడు. ఫలితంగా పట్టణాలతో పోలిస్తే గ్రామీణ ప్రాంతాల్లో ఓటింగ్ శాతం ఎక్కువగా నమోదైంది. ఐదు నెలల క్రితం రాష్ట్రంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా పోలింగ్ కేంద్రాల వద్ద నెలకొన్న పరిస్థితికి, సోమవారం నాటి లోక్‌సభ ఎన్నికలకు ఏమాత్రం పొంతన లేకుండా పోయింది. అసెంబ్లీ ఎన్నికల సమయంలో పోటీపడిన అభ్యర్థులు, వారు ప్రాతినిధ్యం వహిస్తున్న పార్టీ శ్రేణులు పోలింగ్‌బూత్‌ల వద్ద మోహరించాయి. ఆయా పోలింగ్ బూత్‌ల పరిధిలో ఎవరు ఓట్లు వేశారు? ఎవరు వేయలేదో సరిచూసుకొని ఓటు వేయనివారిని పోలింగ్‌బూత్‌లకు రప్పించాయి. సోమవారం మాత్రం అటువంటి దృశ్యాలు కనిపించలేదు. జహీరాబాద్, మెదక్, నల్లగొండ, భువనగిరి, ఖమ్మం వంటి స్థానాల్లో రాష్ట్ర సగటు పోలింగ్‌శాతం కన్నా ఎక్కువగా నమోదైంది. హైదరాబాద్, మల్కాజిగిరి, సికింద్రాబాద్, చేవెళ్ల స్థానాల్లో రాష్ట్ర సగటుకన్నా తక్కువగా రికార్డు అయింది. ఎక్కువగా నమోదైన పోలింగ్ ఎవరికి అనుకూలం, ఎవరికి ప్రతికూలం, పోలింగ్‌శాతం తక్కువగా నమోదైన నియోజకవర్గాల్లో ఎవరు లాభపడతారనేది అంచనాకు అందడం లేదు. జాతీయ పార్టీలు రెండూ తొలి నుంచీ ద్విముఖ పోటీగానే భావించాయి. ఈ భావనను, వాటి ఆశలను బీఆర్ఎస్ తలకిందులు చేసిందని పోలింగ్ సరళిని బట్టి అర్థమవుతున్నది. రాష్ట్రవ్యాప్తంగా 65 శాతం నమోదైంది. 2019 పార్లమెంట్ ఎన్నికల్లో నమోదైన 62.72 శాతం కన్నా ఈసారి ఎక్కువగా నమోదు కావడం గమనార్హం. ఈ శాతంలో కొంత మార్పు ఉండే అవకాశం ఉన్నది. జహీరాబాద్, మెదక్, నల్లగొండ, భువనగిరి, ఖమ్మం లోక్‌సభ నియోజకవర్గాల్లో 70 శాతానికి పైగా పోలింగ్ నమోదైంది. గత పార్లమెంట్ ఎన్నికల్లో 62.72 శాతం పోలింగ్ శాతం నమోదు కాగా ఫలితాలు ఆశ్చర్యపరిచాయి. 2018లో రెండోసారి 88 అసెంబ్లీ స్థానాలతో అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ 9 ఎంపీ స్థానాలను గెలుచుకున్నది. మొత్తం మీద ఈ పెరిగిన పోలింగ్‌శాతం రాష్ట్రంలోని కాంగ్రెస్‌కు, కేంద్రంలో మూడోసారి అధికారం కో సం పోటీపడుతున్న బీజేపీకి కలిసి వస్తుందా? లేదంటే, తెలంగాణ బీఆర్ఎస్‌కు కలిసివస్తుందా అన్నది ఉత్కంఠగా మారింది.

# సమస్యలపై సింగరేణి కార్మికుల్లో ఆశలు



రామగుండం,సింగరేణి కార్మికుల వల్లనే ఇవాళ బొగ్గు ఉత్పత్తి జరిగి విద్యుత్ రంగానికి కీలక భూమికను నిర్వహి స్తున్నారు. వీరు లేకుంటే థర్మల్ పవర్ లేదన్నది గుర్తించాలి. వృత్తిగతంగా అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారు. ఇందులో ఆరోగ్య సమస్య అతి ప్రధానమైనది. బొగ్గుబావుల్లో దిగి తమ ప్రాణాలను పణంగా పెట్టి బొగ్గును వెలికి తీస్తున్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో వారి పోరాటం మరువలేనిది. ఉత్పత్తి క్షేత్రంలో పనిచేసేలా ప్రభుత్వం ఆదుకోవాల్సి ఉంది. సింగరేణి యాజమాన్యం వేతన ఒప్పందాలను, కార్మిక చట్టాలను అమలు చేయకుండా కార్మిక హక్కులను కాలరాస్తుందన్న విమర్శలు ఉన్నాయి. అలాంటివి లేకుండా ఆదాయవనరుగా ఉన్న కార్మికులను ఆదుకోవాల్సి ఉంది. కోల్ బెల్ట్‌లో గెలిచిన ఎంపీలు సింగరేణి కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ముందు నిలబడాలి. సింగరేణి కార్మికుల సమస్యల పరిష్కారానికి చొరవ చూపాల్సి ఉంది. సింగరేణిలో కొత్త బావులు విస్తరస్తామని, ఉపాధి పెంచుతామని, కార్మిక హక్కుల కాపాడుతామని ఇచ్చిన హామీలు అమలు కావాల్సి ఉంది.అలాగే వారసత్వ ఉద్యోగాలు ఇంకా అందని ద్రాక్షగా మిగిలింది. సింగరేణిలో పనిచేసి బయటకు వచ్చిన కార్మికులు మళ్లీ ఏ పనీ చేయలేని స్థాయిలో నిసత్తువ కలిగి ఉంటారు. వారిని ఉత్పాదక శక్తిగా గుర్తించి ఆదుకోవడంలో ప్రభుత్వాలు ఉదారంగా వ్యవహరించి ఆదుకోవాలి. కొత్త బొగ్గుబావుల విస్తరణతోనే ఉద్యోగాలు సృష్టించ బడతాయి. అప్పుడే సింగరేణి మనుగడ కొనసాగుతుంది. కార్మికుల సంక్షేమంపై సింగరేణి యాజమాన్యం దృష్టిసారించాలి. కార్మికులు ఆరోగ్యంగా ఉంటేనే ఉత్పత్తి పెరుగుతుందని గుర్తించాలి. కోల్ ఇండియాలో జరిగిన ఒప్పందాలను సింగరేణిలో అమలు చేయాల్సి ఉంది.ఇప్పటికైనా సింగరేణి కార్మికుల దీర్ఘకాలిక సమస్యల పరిష్కారంపై దృష్టిపెట్టాల్సిన అవసరం ఉంది.

# యోగా అంశం వేరు.. పతంజలి ఉత్పత్తులు వేరు

న్యూఢిల్లీ,పతంజలి ఉత్పత్తులకు సంబంధించి తప్పుడు ప్రకటనల కేసు విచారణ సందర్భంగా సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. పతంజలి సంస్థ సహ వ్యవస్థాపకులు రాందేవ్ బాబా యోగాకు ఎంతో చేశారంటూ ఆయన తరఫు న్యాయవాది కోర్టుకు వెల్లడించారు. దీనిపై జస్టిస్ హిమాకోహ్లి, జస్టిస్ అమానుల్లాతో కూడిన ధర్మాసనం స్పందిస్తూ, యోగా ప్రాచుర్యానికి ఆయన చాలానే చేశారు.అది మంచి విషయమే. కానీ యోగా వేరు.. పతంజలి ఉత్పత్తుల అంశం వేరు. రాందేవ్ ప్రభావశీల వ్యక్తుల్లో ఒకరు. దానిని ఆయన సరైన మార్గంలో ఉపయోగించాలి అని ధర్మాసనం హితవు పలికింది. వివాదానికి కారణమైన పతంజలి ఉత్పత్తుల నిల్వలపై అఫిడవిట్ దాఖలు చేయాలని ఆదేశించింది. అలాగే రాందేవ్‌తోపాటు, బాలకృష్ణకు కోర్టుకు వ్యక్తిగత హాజరు నుంచి మినహాయింపు ఇవ్వాలన్న అభ్యర్థనను అంగీకరించింది.

ఐఎంఏ చీఫ్‌కు చివాట్లు..

ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ) అధ్యక్షుడు ఓ ఇంటర్వ్యూలో చేసిన అనుచిత వ్యాఖ్యలపై సర్వోన్నత న్యాయస్థానం ఆగ్రహించింది. వాక్ స్వాతంత్ర్యం ముఖ్యమేనన్న సుప్రీంకోర్టు, కొన్నిసార్లు మాటల్లో నిగ్రహం పాటించాలని హితవు పలికింది. ఇటీవల పతంజలి కేసు విచారణ సందర్భంగా కొందరు వైద్యుల అనైతిక చర్యలను కోర్టు ప్రస్తావించింది. ఐఎంఏ తమ సభ్యుల ప్రవర్తనను



సరిచేసుకోవాలని సూచించింది.అదేరోజు ఓ కార్యక్రమంలో మాట్లాడిన ఐఎంఏ చీఫ్ అశోకన్, ధర్మాసనం వ్యాఖ్యలను తప్పుబట్టారు. దీనిపై గతంలో అసంతృప్తి వ్యక్తంచేసిన ధర్మాసనం,మంగళవారం విచారణ సందర్భంగా మరోసారి ఆయన్ను మందలించింది. ఐఎంఏ అధ్యక్షుడిగా బాధ్యత కలిగివుండాలి. కానీ మీ ఇంటర్వ్యూల్లో మాకది కనిపించలేదు. మీ అవతలి పక్షం వ్యక్తులు అదేవిధంగా ప్రవర్తిస్తే మీరు ఏం చేసేవారు? ఈ కోర్టుకు పరుగెత్తుకుంటూ వచ్చేవారు అంటూ ఐఎంఏ క్షమాపణల అఫిడవిట్‌పై ధర్మాసనం అసంతృప్తి వ్యక్తంచేసింది. దీనిపైతదుపరి విచారణను జూన్9కి వాయిదా వేసింది.

Printed, Published and Owned by UPPUGALLA SANTHOSH KUMAR H.NO. 10-19/286/1, RAVINDRA NAGAR COLONY, NAGARAM VILLAGE, KEESERA MANDAL, DIST.RANGA REDDY, PIN -500083, TELANGANA, Printed at SRI SAI GRAPHICS 9-52/3, ROAD NO.8, S.V.NAGAR, NAGARAM KEESARA, DIST. RANGA REDDY, PIN -500083, TELANGANA . RNI No : TELTEL/2015/66279 Editor : UPPUGALLA SANTHOSH KUMAR Cell : +918247019090. Email : agranetha@gmail.com